రిపోర్టర్లు కావలెను

ఎప్పటికప్పుడు వాస్తవ కథనాలను అందిస్తూ అనతికాలంలోనే ప్రజాదరణ పొందిన 'తొలి ఆకాంక్ష' దినపత్రికకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో పని చేయడానికి జిల్లాల వారిగా బ్యూరోలు, నియోజకవర్గాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు, మండల వారిగా కంట్రిబ్యూటర్లు కావలెను.

సెల్ :8333818121.9908333465

మీ బయోడేటా పై నంబర్లకి వాట్సాప్ ద్వారా పంపగలరు

తొలి ఆకాంక్ష

TGTEL/25/A1964

akankshanews.com

తెలుగు సంచలన దిన పత్రిక

రిపోర్టర్లు కావలెను

పాలమ్మడికి అండగా,ప్రశ్నించే గొంతుకగా, ప్రజా చైతన్యమే లక్ష్యంగా మొదలైన 'తొలి ఆకాంక్ష' దినపత్రికలో పనిచేయడానికి కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల, మంచిర్యాల,ఖమ్మం, ఆసిఫాబాద్,ఆదిలాబాద్,జగిత్యాల,జయశంకర్ భూపాలపల్లి,కామారెడ్డి, ములుగు, రంగారెడ్డి,భద్రాద్రి కొత్తగూడెం,జోగులాంబ గద్వాల,మహబూబ్‌నగర్,నాగర్‌కర్నూల్, మెదక్, నల్గొండ,నిర్మల్, నారాయణపేట,సూర్యాపేట,వికారాబాద్,వనపర్తి, వరంగల్, యాదాద్రి భువనగిరి,హన్మకొండ జిల్లాల్లో పని చేయడానికి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా

స్టాఫ్ రిపోర్టర్లు / మండల / నియోజకవర్గ రిపోర్టర్లు కావలెను

Contact Number :
9908333465.8333818121

ప్రచురణ : తెలంగాణ సంపుటి : 01 సంచిక : 86 ఎడిటర్ :పెనుగొండ సతీష్ గురువారం 6 నవంబర్ 2025 పేజీలు 8 వెల 5.00



### కర్నాటక రోడ్డు ప్రమాదంలో

# నలుగురు మృతి

## - మృతులు సంగారెడ్డి జిల్లా వాసులుగా గుర్తింపు

(ఆకాంక్ష న్యూస్)

సంగారెడ్డి, నవంబర్ 5 : కర్ణాటకలోని హల్లిఖేడ్‌లో రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. వ్యాను, కారు ఢీకొన్న ఈ ఘటనలో నలుగురు తెలంగాణవాసులు మృతి చెందారు. మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. మృతులను సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మండలం జగన్నాథ్‌పూర్ గ్రామానికి చెందిన నవీన్ (40), రాచప్ప (45), కాశీనాథ్ (60), నాగరాజు (40)గా గుర్తించారు. వీరంతా గానుగాపూర్ దత్తాత్రేయ ఆలయానికి వెళ్లి కారులో తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుంది. కారు ముందు భాగం నుజ్జునుజ్జయింది.



### దమ్ముంటే

# అభివృద్ధిపై చర్చిద్దాం

## ▸▸ ఎవరి హయాంలో ఏం చేశామో వివరిద్దాం
## ▸▸ సిఎం రేవంత్‌కు కెటిఆర్ సవాల్

(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్,నవంబరు5 : హైదరాబాద్ అభివృద్ధి పై తనతో చర్చకు రావాలని సిఎం రేవంత్ రెడ్డికి కెటిఆర్ సవాల్ విసిరారు. హైదరాబాద్ అభివృద్ధి ఎవరి హయాంలో ఏం జరిగిందో వివరిస్తానని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు కౌంటర్ ఇచ్చారు. అసెంబ్లీ, సచివాలయం, గాంధీ భవన్ ఎక్కడైనా సరే.. రేవంత్‌తో చర్చకు రెడీ అని ఛాలెంజ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిరాశ, నిస్పృహతో ఉన్నారని విమర్శించారు. బుధవారం తెలంగాణ భవన్‌లో మాజీ మంత్రి కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ ఓటమి ఖాయమని రేవంత్‌కు అర్థమైందని సెటైర్లు గుప్పించారు. అందుకే తనపై రేవంత్‌రెడ్డి వ్యక్తిగత దూషణలకు దిగారని ధ్వజమెత్తారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఓటమి తప్పదని భావించి.. రేవంత్‌రెడ్డి తనపై విమర్శలు చేస్తున్నారని ఫైర్ అయ్యారు.ఆయన కంటే గట్టిగా తాను మాట్లాడగలనని రేవంత్‌రెడ్డికి సమాధానం చెప్పే సత్తా తనకు ఉందని స్పష్టం చేశారు.కానీ తమ అధినేత కేసీఆర్ సూచనల తోనే రేవంత్‌రెడ్డిపై వ్యక్తిగత దూషణలకు తాను దిగటంలేదని చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ హయాంలో చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు చెప్పాలని కేసీఆర్ తనకు చెప్పారని పేర్కొన్నారు. తనను వ్యక్తిగతంగా విమర్శించిన.. ముఖ్యమంత్రి హోదాలో ఉన్నారు కాబట్టి రేవంత్‌రెడ్డినితాను గౌరవిస్తున్నాననికేటీఆర్ పేర్కొన్నారు. హైదరాబాద్, జూబ్లీహిల్స్ అభివృద్ధిపై రేవంత్‌రెడ్డి చర్చకు రావాలని సవాల్ విసిరారు. హోంశాఖను పర్యవేక్షిస్తున్న రేవంత్‌రెడ్డి హయాంలో శాంతి భద్రతలు క్షీణించాయని ఫైర్ అయ్యారు. హైదరాబాద్‌లో గన్, డ్రగ్ కల్చర్ పెరిగిందని ఆరోపించారు. కాంగ్రెస్ హయాంలో హైదరాబాద్.. చెత్త సిటీ, క్రైం సిటీగా మారిందని విమర్శించారు. అండర్ పాస్‌లు, ఫ్లైఓవర్లు

2లో

### జూబ్లీహిల్స్‌లో

# కాంగ్రెస్ బెదిరింపులు

- అభ్యర్థి నవీన్ యాదవ్ తీరుపై బిఆర్ఎస్ మండిపాటు
- ఈ బెదిరింపులు దేనికి సంకేతమన్న బాల్క సుమన్



(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, నవంబర్ 5 : జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి బెదిరింపులకు పాల్పడుతు న్నాడని బీఆర్ఎస్ నేత బాల్క సుమన్ ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి మద్దతుతోనే ఆయన బెదిరింపులకు దిగుతున్నారని మండిపడ్డారు. ఈ బెదిరింపులు దేనికి సంకేతమని ఆయన ప్రశ్నించారు. తెలంగాణ భవన్‌లో బాల్క సుమన్ మీడియాతో మాట్లాడుతూ.. రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో శాంతి భద్రతలు క్షీణించాయని విమర్శించారు. పట్టపగలే హత్యలు, దోపిడీలు జరుగుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ పాలనలో హైదరాబాద్‌లో చిన్న అవాంఛనీయ ఘటన జరగలేదని తెలిపారు. హైదరాబాద్‌లో బతుకుతున్న ప్రతి ఒక్కరూ హైదరాబాదీయులే అని.. వాళ్ల కాలికి ముళ్లు గుచ్చుకుంటే.. నా పంటితో తీస్తానని కేసీఆర్ సీఎం హోదాలో

2లో

# మహిళా క్రికెట్ జట్టుకు మోడీ ఆతిథ్యం

## - వారిని మనసారా అభినందించిన ప్రధాని

(ఆకాంక్ష న్యూస్)

న్యూఢిల్లీ, నవంబర్ 5 : మహిళల వన్డే ప్రపంచ కప్ విజేతగా నిలిచిన భారత క్రికెట్ జట్టును ప్రధాని మోడీ అభినందించారు. మీరు భారత పతాకను ఎగరేసారని ప్రశంసలు కురిపించారు. అసమాన ప్రతిభను పరదర్శించారని ప్రశంసించారు. బుధవారం ప్రధాని నరేంద్ర మోదీని మహిళా క్రికెట్ జట్టు కలిసింది. దిల్లీలోని ప్రధాని నివాసంలో టీమ్‌ఇండియాకు మోదీ ఆతిథ్యం ఇచ్చారు. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్‌తో జట్టు సభ్యులు సాయంత్రం ప్రధాని నివాసానికి చేరుకున్నారు. వరల్డ్ కప్ విశేషాలను టీమ్ ఇండియా క్రీడాకారిణులు మోదీతో పంచుకున్నారు. ఈ సందర్భంగా వరల్డ్ కప్ ఛాంపియన్లకు ప్రధాని అభినందనలు తెలిపారు. వరుసగా మూడు ఓటములు, సోషల్ మీడియాలో ఎదురైన ట్రోలింగ్‌ను సైతం ఎదుర్కొని గొప్ప విజేతగా నిలిచారంటూ ప్రశంసించారు. 2017 వరల్డ్ కప్ ఫైనల్‌లో భారత్ చివరి వరకు



పోరాడినా విజయం సాధించకలేక రన్నరప్‌తో సరిపెట్టుకుంది. అప్పుడు మిథాలీ రాజ్ నేతృత్వంలోని జట్టు నరేంద్ర మోదీని కలిసింది. తాజాగా ఆ విషయాన్ని ప్రధాని గుర్తు చేసుకున్నారు. అనంతరం భారత ప్లేయర్లు ప్రధానికి వరల్డ్ కప్ ట్రోఫీతోపాటు 'నమో 1' జెర్సీని అందజేశారు. ఈ సందర్భంగా వారితో ప్రధాని గ్రూప్ ఫోటో దిగారు. మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

### బీహార్‌లో ఎన్‌డిఎ

# కూటమిదే విజయం

- మరోమారు ప్రజలు పట్టం కట్టబోతున్నారు
- ప్రజల్లో మార్పు గమనించానన్న మోడీ



(ఆకాంక్ష న్యూస్)

న్యూఢిల్లీ, నవంబర్ 5 : బిహార్‌లో గత ఇరవై ఏళ్లలో కనీవినీ ఎరగని విజయాన్నిఎన్డీయే కూటమి ఈసారి సాధించ బోతోందని, ఓటర్లు ఆ మేరకు ఇప్పటికే ఒక నిర్ణయానికి వచ్చారని ప్రధాని నరేంద్రమోదీ తెలిపారు. మరోమారు ఎన్‌డిఎదే బీహార్

2లో

# కాంగ్రెస్‌ను ప్రజలు నమ్మడం లేదు

## ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న కిషన్ రెడ్డి



(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్,నవంబర్5 : జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి కాంగ్రెస్ ఏం చేస్తుందో చెప్పకుండా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు. రెండేళ్లలో ఏం చెప్పారో..ఏం జరిగిందో ప్రజలకు తెలిసిపోయిందని, కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మే పరిస్తితి లేదన్నారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రచారంలో భాగంగా యూసఫ్‌గూడ డివిజన్ వెంకటగిరిలో ఆయన పాదయాత్ర నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ఓట్లను అభ్యర్థించారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు, చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ భాజపా అభ్యర్థి లంకల దీపక్ రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తమకు, భారత రాష్ట్ర సమితికి మధ్య

2లో

### కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపిస్తే

# మరింతగా అభివృద్ధి

- అజారుద్దీన్‌కు మంత్రి పదవి ఇస్తే ఎందుకు నొప్పి
- కాంగ్రెస్ అంటే ముస్లింలు..ముస్లింలు అంటే కాంగ్రెస్
- మైనార్టీల మద్దతుతోనే తాను కొడంగల్‌లో గెలిచా
- జూబ్లీహిల్స్‌లో మరోమారు సిఎం రేవంత్ ప్రచారం

(ఆకాంక్ష న్యూస్)



హైదరాబాద్, నవంబర్ 5 : జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌ను గెలిపిస్తే మరిన్ని అభివృద్ధి పనులు చేస్తాం అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజలకు హామీ ఇచ్చారు. జూబ్లీహిల్స్ నియోజక వర్గంలో రూ.400 కోట్లతో అభివృద్ధి పనులు చేస్తున్నాం. నాలుగు వేల ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తాం అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు మద్దతుగా షేక్‌పేట్‌లో బుధవారం సాయంత్రం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో సీఎం రేవంత్ పాల్గొన్నారు. భారత రాష్ట్ర సమితి పేరుతో భాజపా ఓట్లు అడుగుతోందని ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి విమర్శించారు.

2లో

### బండి సంజయ్ మరో

# సంచలన నిర్ణయం

- ఉమ్మడి జిల్లాలో ప్రభుత్వ సూల్ పిల్లలకు అండ
- టెన్త్ విద్యార్థుల పరీక్ష ఫీజు చెల్లించాలని నిర్ణయం
- ఆయా జిల్లా కలెక్టర్లకు లేఖ ద్వారా వెల్లడి

(ఆకాంక్ష న్యూస్)



కరీంనగర్, నవంబర్5 : కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి చదువుకునే విద్యార్థులందరికీ కేంద్రమంత్రి బండి సంజయ్ శుభవార్త అందించారు. ఈ ఏడాది టెన్త్ ఎగ్జామ్ ఫీజును పూర్తిగా చెల్లించేందుకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ముందుకొచ్చారు. ఈ మేరకు ఆయా జిల్లాల కలెక్టర్లకు కేంద్ర మంత్రి లేఖ రాశారు. అధికార వర్గాలు తెలిపిన వివరాల ప్రకారం కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో 12,292 మంది విద్యార్థినీ, విద్యార్థులు పదో తరగతి చదువుకుంటున్నారు. వీరిలో కరీంనగర్ జిల్లాలో 4,847, సిరిసిల్ల జిల్లాలో 4059, సిద్దిపేట జిల్లాలో 1118, జగిత్యాల జిల్లాలో 1135, హన్మకొండ జిల్లాలో 1133 మంది విద్యార్థులున్నారు. వీరందరికీ పరీక్ష ఫీజు చెల్లించాలంటే రూ.15 లక్షలకుపైగా ఖర్చవుతుంది. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులంతా దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నవారే. వారిలో చాలా మంది విద్యార్థుల తల్లిదండ్రులు కూలీ పని చేసి బతికేటోళ్లు. పిల్లలకు పరీక్ష ఫీజు కూడా చెల్లించే పరిస్థితి లేదని తెలుసుకున్న బండి సంజయ్ తన నియోజకవర్గ పరిధిలోని ఆయా స్కూళ్లలో చదివే విద్యార్థుల ఫీజు మొత్తాన్ని

2లో

### బిజెపిలో త్వరలోనే

# బిఆర్ఎస్ విలీనం

- ఈ రెండు పార్టీలు ఒక్కటే అని రుజువయ్యింది
- గత పార్లమెంట్ ఎన్నికల్లో వీరి బంధం బట్టబయలు
- మైనార్టీలకు కాంగ్రెస్ అండగా ఉంటుందన్న సిఎం
- రేంవత్‌తో భేటీ అయిన క్రైస్తవ సంఘాల నేతలు



(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, నవంబర్ 5 : బీఆర్ఎస్ పార్టీని బీజేపీకి మాజీ సీఎం కేసీఆర్ తాకట్టు పెట్టారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి షాకింగ్ కామెంట్స్ చేశారు. పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులకు ఎనిమిది చోట్ల డిపాజిట్ కూడా రాకపోవడానికి కుమ్మక్కు రాజకీయాలే కారణమని విమర్శించారు. బిజెపిలో బిఆర్ఎస్ విలీనం ఎంతోదూరం లేదన్నారు. ఈ మేరకు ఈ రెండు పార్టీలు ఒక్కటే అంటూ బీఆర్ఎస్ బీజేపీ లపై రేవంత్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రధామంత్రి నరేంద్రమోదీకి మద్దతు ఇస్తున్న కేసీఆర్ తెలంగాణకి అత్యంత ప్రమాదకరమని ఆక్షేపించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కారు గుర్తుకు ఓటేస్తే కమలం గుర్తుకు వేసినట్లేనని ఆరోపించారు.

2లో

# రియాజ్‌తో నాకు సంబంధం లేదు

## - సోషల్ మీడియా వార్తలను ఖండించిన ఆసిఫ్

(ఆకాంక్ష న్యూస్)

నిజామాబాద్, నవంబర్ 5 : నిజామాబాద్‌లో కానిస్టేబుల్ ప్రమోద్ ను దారుణంగా హత్య చేసిన కరుడుగట్టిన నేరస్థుడు రియాజ్ ను పోలీసులు ఎన్ కౌంటర్ చేసిన విషయం తెలిసిందే. అయితే ఎన్ కౌంటర్ మృతుడు రియాజ్ తో తనకు ఎలాంటి పరిచయం లేదని రియాజ్ ను పట్టుకున్న ఆసిఫ్ వెల్లడించారు. కానిస్టేబుల్ ను హత్య చేసిన నిందితుడు పారిపోతుంటే పట్టుకున్నానని తెలిపారు. నాపై సోషల్ మీడియా లో తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు. దొంగ నోట్ల

2లో

# భూపాలపల్లి జిల్లాలో భారీ సుడిగాలులు

## గాలుల బీభత్సానికి నేలకొరిగిన పంటలు

(ఆకాంక్ష న్యూస్)

జయశంకర్ భూపాలపల్లి,నవంబర్5 : జిల్లాలో భారీ సుడిగాలులు బీభత్సం సృష్టించాయి. పలిమెల మండలంలోని లెంకలగడ్డలో గోదావరి పరివాహక అటవీ ప్రాంతంలో సుడిగాలుల ఏర్పడడంతో భారీగా చెట్లు ,మిర్చి, పత్తి పంటలు నెలకొరిగాయి. గత సంవత్సరం సెప్టెంబర్ నుండి ఇప్పటి వరకు మూడు సార్లు ప్రకృతి విలయతాండవం చేయడం సంచలనంగా మారింది. అయితే గత సంవత్సరం సెప్టెంబర్, డిసెంబర్ నెలల్లో ములుగు జిల్లా మేడారం అటవీ ప్రాంతంలో బీభత్సం చోటు చేసుకోగా తాజాగా లెంకలగడ్డ అటవీ ప్రాంతంలో ప్రళయం సంభవించడం గమనార్హం. మంగళవారం సాయంత్రం 4 గంటల నుండి 5 గంటల మధ్య ఏర్పడిన వాటర్ స్పౌట్ ఉత్తర దిశ నుండి దక్షిణం వైపు ప్రయాణం చేసింది.దాదాపు 60 మీటర్ల వెడల్పుతో 3 కిలో మీటర్ల పొడవున సుడిగాలులు బీభత్సం సృష్టించాయి. అయితే లెంకలగడ్డ అటవీ ప్రాంతంలో వచ్చిన వాతావరణ మార్పుల ప్రభావం వల్ల కొంతమంది రైతులు ప్రాణాపాయం నుండి తప్పించుకున్నారు. వ్యవసాయ అవసరాల కోసం మోటార్లను తరలిస్తున్న ఎద్దుల బండి కూడా సుడిగాలుల ఉధృతికి కొట్టుకపోయింది. దీంతో ఎడ్ల బండిలో తీసుకెల్తున్న వ్యవసాయ పనిముట్లన్ని తునాతునకలు అయ్యాయి.. వ్యవసాయ పనుల్లో నిమగ్నం అయిన కొంతమంది రైతులు వాటర్ స్పౌట్ కారణంగా పలుమార్లు గాల్లోకి లేవగా గురత్వాకర్షణ శక్తి వల్ల తిరిగి నేలపై పడిపోయారు. ఇక్కడే ఉన్నట్టయితే ప్రాణాలు పోయేలా ఉందని గమనించిన రైతులు రాత్రి వరకూ ఇండ్లకు చేరుకుని భిక్కుభిక్కుమంటూ కాలం వెల్లదీశారు. లెంకలగడ్డ అటవీ ప్రాంతంలో సంభవించిన వాటర్ స్పౌట్ ప్రభావంతో సుమారు 200 చిన్న,పెద్ద చెట్లు నేలకొరిగాయని తెలిపారు. లెంకలగడ్డ అటవీ ప్రాంతాన్ని ఆనుకుని ఉన్న వ్యవసాయ భూముల్లోని 10 ఎకరాల్లో మిర్చి, పత్తి పంటలు కూడా నాశనం అయ్యాయి. తాము తీవ్రంగా నష్టపోయామని , ప్రభుత్వం ఆదుకోవాలని బాధిత రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# చట్నీ మీదపడిందన కోపం - వ్యక్తిని కిరాతకంగా హత్య చేసిన నలుగురు

(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, నవంబర్ 5 : బట్టలపై చట్నీ పడిందనే చిన్న కారణంతో ఒక వ్యక్తిని నలుగురు యువకులు అతి కిరాతకంగా హత్య చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్ ఉప్పల్ కల్యాణపురి నివాసి మురళీ కృష్ణ(45) సోమవారం నాడు పని మీద ఎల్బీనగర్ వెళ్లాడు. అనంతరం రాత్రి ఇంటికి వెళ్లేందుకు కారులో వెళ్లున్న వారిని లిఫ్ట్ అడిగాడు. ఆ కారులో నలుగురు యువకులు ఉన్నారు. అయితే, మార్గం మధ్యలో వారికి ఆకలి వేయడంతో ఉప్పల్‌లోని ఓ టిఫిన్ సెంటర్ దగ్గర వారంతా టిఫిన్ చేయడానికి ఆగారు. అయితే, అక్కడ అనుకోకుండా మురళీ కృష్ణ ప్లేట్‌లోని చట్నీ ఒక యువకుడిపై పడింది. దీంతో ఆ యువకులు మురళీ కృష్ణతో గొడవకు దిగారు. బలవంతంగా అతడిని కారులోకి ఎక్కించుకుని సుమారు రెండు గంటలపాటు కారులోనే తిప్పుతూ చిత్ర హింసలకు గురి చేశారు.

అంతేకాకుండా, నాచారం సమీపంలోని ఒక నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లి కత్తితో అతడిని విచక్షణారహితంగా పొడిచారు. నిందితుల నుంచి తప్పించుకునేందుకు మురళీ కృష్ణ ప్రయత్నించి చివరికి తన ప్రాణాలు కోల్పోయాడు. స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో ఘటనపై కేసు నమోదు చేశారు. సీసీ కెమెరాల ఆధారంగా గాలింపు చర్యలు చేపట్టి నిందితులను అదుపులోకి తీసుకున్నారు.

# కూతరు కులాంతర వివాహం- నమ్మించి కిడ్నాప్ చేయబోయిన తల్లిదండ్రులు

జగిత్యాల, నవంబర్ 5: వాళ్లిద్దరు మనస్ఫూర్తిగా ఒకరినొకరు ఇష్టపడ్డారు. ఆరేళ్ల ప్రేమలో ఉన్న వారు కులాంతర వివాహం చేసుకొని పెళ్లిబంధంతో ఒక్కటయ్యారు. అయితే ఇది నచ్చని వధువు తల్లిదండ్రులు కూతురిని నమ్మించి కిడ్నాప్‌కు ప్రయత్నించారు. వివరాల్లోకి వెళ్తే..జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం రాజక్కపల్లికి చెందిన మర్రి రాకేష్‌తో పెద్దపెల్లి జిల్లా పాలకుర్తికి చెందిన ప్రియాంక ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. కాగా, కులాంతర వివాహానికి ప్రియాంక తల్లిదండ్రులు ఒప్పుకోకపోవడంతో వారు ఓ గుడిలో పెళ్లి చేసుకున్నారు. అయితే కొన్ని నెలల తర్వాత ప్రియాంకకు ఆమె తల్లి ఫోన్ చేసి మాట్లాడి కలిసిపోయినట్లు నటించారు. జరిగింది ఏదో జరిగిపోయిందని సొంతి ఊరికి రమ్మని నమ్మబలికారు. వారి మాటలు నమ్మి వెళ్లగా మార్గమధ్యంలో ప్రియాంకను ఆమె తల్లిదండ్రులు, బావ కిడ్నాప్ చేయడానికి యత్నించారు.

# కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపిస్తే మరింతగా అభివృద్ధి



మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్‌లో మూసీ రివర్ ఫ్రంట్ ఎందుకు కట్టకూడదో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి సమాధానం చెప్పాలన్నారు. అజారుద్దీన్‌కు మంత్రి పదవి ఇస్తే ఎందుకు బాధో చెప్పాలన్నారు. కిషన్‌రెడ్డికి సవాల్ విసిరితే ఎందుకు స్పందించడం లేదు. నిన్న నేను మాట్లాడిన మాటలను వక్రీకరించారు. మొదటి నుంచి నేను సెక్యులర్ భావాలు ఉన్న వ్యక్తిని. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు మైనార్టీలకు అనేక అవకాశాలు కల్పించింది. కొడంగల్‌లో నేను 3 సార్లు గెలవడానికి మైనార్టీల సహకారం ఉంది. 20 నెలల కాంగ్రెస్ పాలనలో మైనార్టీలకు ఇబ్బందులు లేకుండా చూశాం. అజారుద్దీన్‌కు మంత్రి పదవి ఎలా ఇచ్చారని కిషన్‌రెడ్డి అడుగుతున్నారు. ఎందుకు ఇవ్వొద్దో.. కిషన్‌రెడ్డి చెప్పాలన్నారు.. అజారుద్దీన్‌కు మంత్రి పదవి ఇస్తే కిషన్‌రెడ్డికి ఏం ఇబ్బంది. ప్రధాని మోదీ, మాజీ సీఎం కేసీఆర్ ఒక్కటేనన్నారు. ముస్లింలను భారత రాష్ట్ర సమితి మోసం చేస్తోంది. సవాల్ విసిరి పారిపోవడం కేటీఆర్‌కు అలవాటుగా ఉంది. కేసీఆర్ పదేళ్లలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించారా అని సీఎం ప్రశ్నించారు. కాళేశ్వరం కేసులో సీబీఐ విచారణ ఎందుకు జరిపించడం లేదని రేవంత్‌రెడ్డి ప్రశ్నల వర్షం కురిపించారు. మాజీ మంత్రి కేటీఆర్ హైదరాబాద్ అభివృద్ధిపై చర్చలకు రావాలని సవాల్ విసిరారని.. ఆయనకు సవాల్ విసరడం పారిపోవడం అలవాటేనని సెటైర్లు గుప్పించారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి తాను సవాల్ విసిరితే ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నల వర్షం కురిపించారు. మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్‌ను ఎందుకు అరెస్ట్ చేయడం లేదో ఢిల్లీలో తేల్చుకోవాలని ఛాలెంజ్ చేశారు. మూసీ రివర్ ఫ్రంట్ ఎందుకు కట్టకూడదో కిషన్‌రెడ్డి చెప్పాలని నిలదీశారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నిక బరిలో అసలు బీజేపీనే లేదని దెప్పిపొడిచారు. ఇక్కడ బీఆర్ఎస్ పేరుతో బీజేపీ ఓట్లు అడుగుతోందని పేర్కొన్నారు. ముస్లింలను బీఆర్ఎస్ మోసం చేస్తోందని ఆరోపించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో సెంటిమెంట్ పనికి రాదని విమర్శించారు. ఒకవేళ సెంటిమెంట్ అయితే పీజేఆర్‌పై పోటీ పెట్టింది బీఆర్ఎస్ కాదా..? అని అన్నారు. పదేళ్లుగా బీఆర్ఎస్ జూబ్లీహిల్స్‌కి ఏం ఇచ్చిందని నిలదీశారు. కాంగ్రెస్ అంటే ముస్లిం.. ముస్లిం అంటే కాంగ్రెస్ అని అభివర్ణించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల కాంగ్రెస్ అభ్యర్థి నవీన్‌యాదవ్‌ను గెలిపిస్తే మరిన్ని అభివృద్ధి పనులు చేస్తామని ఉద్ఘాటించారు.

# బిజెపిలో త్వరలోనే బిఆర్ఎస్ విలీనం

మొదటిపేజీ తరువాయి

జూబ్సీహిల్స్ క్రైస్తవ సంఘాల ప్రతినిధులు, పాస్టర్స్ సీఎం రేవంత్‌రెడ్డిని బుధవారం కలిశారు. ఈ క్రమంలో సీఎంతో క్రైస్తవ సంఘాల ప్రతినిధులు సమావేశం అయ్యారు. ఈ నేపథ్యంలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు క్రైస్తవ సంఘాల ప్రతినిధులు, పాస్టర్స్ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం కోసం పనిచేస్తామని వారు హామీ ఇచ్చారు. అలాగే, తమ సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొచ్చారు. వారి సమస్యలపై సానుకూలంగా సీఎం రేవంత్‌రెడ్డి స్పందించారు. వారి సమస్యలని వెంటనే పరిష్కారిస్తానని మాటిచ్చారు. భారత్ జోడో పాదయాత్ర ద్వారా ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ దేశంలోని మైనార్టీలకు ఒక భరోసా ఇచ్చారని గుర్తుచేశారు. జూబ్లీహిల్స్‌లో మైనార్టీలను మభ్యపెట్టడానికి కుట్ర జరుగుతోందని ఆరోపించారు. జూబ్లీహిల్స్‌లో ప్రధానమంత్రి నరేంద్రమోదీ, కేసీఆర్ ఒక వైపు ఉన్నారని.. రాహుల్ గాంధీ, తాను మరోవైపు నిలబడ్డామని పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతి కేసును సీబీఐకి అప్పగించి మూడు నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు కేంద్రప్రభుత్వం ఎందుకు స్పందించలేదని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నల వర్షం కురిపించారు. కార్ రేస్ కేసులో మాజీ మంత్రి కేటీఆర్ ప్రాసిక్యూషన్‌కు తెలంగాణ గవర్నర్ ఇప్పటి వరకు ఎందుకు అనుమతి ఇవ్వలేదని నిలదీశారు. బీజేపీ, బీఆర్ఎస్ మధ్య రాజకీయ ఒప్పందం లేకపోతే ఎందుకు అనుమతి ఇవ్వడం లేదని ప్రశ్నించారు. ఈ కేసుల విషయంలో మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావులను ఎందుకు విచారణకు పిలవడం లేదని ప్రశ్నల వర్షం కురిపించారు. బీజేపీలో బీఆర్ఎస్ విలీనం అయ్యే పరిస్థితి ఉందని ఆరోపించారు. గతంలో కవితనే ఈ విషయాన్ని స్పష్టం చేసిందని పేర్కొన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ కలిసేందుకు జూబ్లీహిల్స్‌ను ప్రయోగశాలగా చూస్తున్నారని విమర్శించారు. కేసీఆర్ మంత్రివర్గంలో ఒక్క దళితుడే మంత్రిగా ఉన్నారని గుర్తుచేశారు. తమ మంత్రివర్గంలో నలుగురు దళితులకు అవకాశం కల్పించామని ఉద్ఘాటించారు. అసెంబ్లీ స్పీకర్‌గా గడ్డం ప్రసాద్ కుమార్‌కి అవకాశం ఇచ్చామని అన్నారు. అత్యంత నిరుపేదలకు సంక్షేమ కార్యక్రమాలు అందించాలన్నదే తమ ప్రభుత్వ విధానమని స్పష్టం చేశారు. దేశం కోసం సర్వం త్యాగం చేసిన సోనియా గాంధీ, రాహుల్ గాంధీలని ఈడీ ఆఫీసుకు పిలిచి విచారణ చేశారని సీఎం రేవంత్‌రెడ్డి మండిపడ్డారు. క్రైస్తవ సంఘాల ప్రతినిధులతో జరిగిన భేటీకి మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్, ఎమ్మెల్యేలు లక్ష్మీకాంతరావు, శ్రీ గణెళిష్, మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్, తెలంగాణ క్రిస్టియన్ మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్, ఏఐసీసీ మైనార్టీ విభాగం ఉపాధ్యక్షుడు అనిల్ థామస్, తదితరులు పాల్గొన్నారు.

# దమ్ముంటే అభివృద్ధిపై చర్చిద్దాం

మొదటిపేజీ తరువాయి

కేసీఆర్ హయాంలోనే నిర్మించామని గుర్తుచేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఎన్ని ఫ్లై ఓవర్లు కట్టారో చెప్పాలని సవాల్ విసిరారు. కేసీఆర్ హయాంలోని పదేళ్లలో వంద లింకు రోడ్లు నిర్మించామని ఉద్ఘాటించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రోడ్లపై ఉన్న ఒక గుంత కూడా ఎందుకు పూడ్చలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. సీఎం అంటే కటింగ్ మాస్టర్ మాదిరిగా రేవంత్ వ్యవహరిస్తున్నారని ఎద్దేవా చేశారు. హైదరాబాద్ సిటీలో మళ్లీ తాగునీటి కష్టాలు తెచ్చింది కాంగ్రెస్ సర్కార్‌నేనని విమర్శించారు. చెత్త సమస్య పరిష్కారానికి స్వచ్ఛ హైదరాబాద్ కార్యక్రమానికి తాము శ్రీకారం చుట్టామని నొక్కిచెప్పారు. మెట్రో నిర్మించిన ఎల్అండ్ టీని సీఎం రేవంత్‌రెడ్డి బెదిరించారని మాజీ మంత్రి కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ హయాంలో ఫ్లైల ఓవర్లు, అండర్‌పాసులు నిర్మించామన్నారు. రేవంత్ ప్రభుత్వం కనీసం రోడ్లపై పడిన గుంతలనైనా పూడ్చిందా? అంటూ ప్రశ్నించారు. హైదరాబాద్ ప్రజల దాహార్తిని తీర్చేదెవరో ప్రజలందరికీ తెలుసునని, కాంగ్రెస్ హయాంలో మంచినీటి కష్టాలు మొదలయ్యాయన్నారు. కేసీఆర్ ప్రభుత్వం పదేళ్లలో హైదరాబాద్‌ను క్లీన్ సిటీగా మార్చిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం హైదరాబాద్‌ను మురికికూపంగా మార్చిందని ఆరోపించారు. కాంగ్రెస్ హయాంలో పవర్ హాలీడేలు విధించేవారని, కేసీఆర్ పాలనలో24గంటలు నాణ్యమైన కరెంట్ అందించామన్నారు. కేసీఆర్ హయాంలో విద్యుత్ వెలుగులు నిండాయని, గ్రీన్ సిటీ ఆఫ్ ది వరల్డ్‌గా హైదరాబాద్‌ను తీర్చిదిద్దామన్నారు. 16వేల నర్సరీలను రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేశామన్నారు. హెచ్‌సీయూలో జీవవైవిధ్యాన్ని నాశనం చేసిన ఘనత రేవంత్‌రెడ్డిదని అన్నారు. రేవంత్ బెదిరింపులకు ఎన్నో పరిశ్రమలు తరలిపోతున్నాయని, రాష్ట్రంలో శాంతిభద్రతలు అధ్వాన్నంగా మారాయని విమర్శించారు. మహారాష్ట్ర పోలీసులు వచ్చి ఇక్కడ డ్రగ్స్ దందాను పట్టుకున్నారని, రూ.12వేల డ్రగ్స్ దొరికితే పట్టింపులేదా?.. తెలంగాణ ముఖ్యమంత్రి, పోలీసులు ఏం చేస్తున్నారని నిలదీశారు. జూబ్లీహిల్స్ అభివృద్ధి రిపోర్ట్‌ను ఇంటింటికీ పంపిస్తామన్నారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గ అభివృద్ధికి రూ.5,328 కోట్లు ఖర్చు చేశామని.. మెట్రోపై రూ.1,722 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. స్ఆర్‌డీపీ కింద రూ.333కోట్లతో షేక్‌పేట ఫ్లై ఓవర్‌ను నిర్మించామని గుర్తు చేశారు. కేసీఆర్ హయాంలో ప్రజారోగ్యానికి పెద్దపీట వేశామన్నారు. ఎర్రగడ్డలో రూ.900 కోట్లతో టిమ్స్ ఆసుపత్రిని నిర్మించామన్నారు. వెయ్యి పడకలతో టిమ్స్ ఆసుపత్రిని నిర్మించింది వాస్తవం కాదా? అంటూ ప్రశ్నించారు. జీహెచ్‌ఎంసీ పరిధిలో లక్ష డబుల్ బెడ్‌రూంలు కట్టామని, రెహ్మత్‌నగర్‌లో కట్టిన 3600 డబుల్ బెడ్‌రూంలను పంపిణీ చేశామన్నారు. ప్రైవేట్ వాళ్లు కడితే ఒక్కో డబుల్ బెడ్‌రూంకు రూ.కోటి ఛార్జ్ చేసేవారన్నారు. ఆసరా పెన్షన్, కల్యాణలక్ష్మి కింద దాదాపు రూ.600 కోట్లు అందించామన్నారు. 106 మందికి దళితబంధు అందించామన్నారు. పండుగల కోసం 14కోట్లు అందించామని, అన్నపూర్ణ భోజనాల కోసం రూ.2కోట్లు చెల్లించినట్లు వివరించారు. మైనారిటీల కోసం 204 గురుకులాలను ఏర్పాటు చేశామని, రూ.51కోట్లతో గురుకులాలన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. బోరబండలో సెంటర్ ఫర్ దళిత్ స్టడీస్ సెంటర్‌ను ఏర్పాటు చేసినట్లు గుర్తు చేశారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన కోసం రూ.87కోట్లు ఖర్చు చేశామని, రూ.17కోట్లతో ఫంక్షన్ హాలు నిర్మించినట్లు తెలిపారు. రూ.455 కోట్లతో పది సబ్‌స్టేషన్లను కట్టామని, జూబ్లీహిల్స్‌లో విద్యుత్ నిర్వహణ కోసం రూ.505కోట్లు ఖర్చు చేసినట్లు పేర్కొన్నారు. ఇంటింటికీ తాగునీరు ఇచ్చేందుకు రూ.30కోట్లు ఖర్చు చేశామన్న కేటీఆర్.. రూ.180కోట్లు మంచినీటి కోసం ఖర్చు చేసినట్లు చెప్పుకొచ్చారు. పార్కుల నిర్వహణకు రూ.20కోట్లు, డీఆర్ఎఫ్ పెట్టి ప్రజలకు సహాయక చర్యలు అందించామన్నారు. బీఆర్ఎస్ హయాంలో రూ.5328 కోట్లు ఖర్చు చేస్తే.. రెండేళ్ల రేవంత్ పాలనలో ఎంత ఖర్చు చేశారో చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. రెండేళ్లలో చేసిన అభివృద్ధిని చూపించి రేవంత్ ఓట్లు అడగాలని, గోపీనాథ్ వేసిన శిలాఫలకం జూబ్లీహిల్స్‌లో ఎక్కడికి పోయినా కనిపిస్తుందన్నారు. బీఆర్ఎస్ పాలనలో స్వచ్ఛ్ సర్వేక్షణ్‌లో 34 అవార్డులు వచ్చాయని.. రేవంత్ పాలనలో ఎన్ని వచ్చాయని ప్రశ్నించారు. ప్రజలే న్యాయనిర్ణేతలని.. జూబ్లీహిల్స్‌లో సరైన జవాబిస్తారన్నారు.

# రియాజ్‌తో నాకు సంబంధం లేదు

మొదటిపేజీ తరువాయి

కేసు, వాహనాల దొంగతనానికి కేసులు ఉన్నాయని తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. నా పేరు పై ఒక్క వాహనం లేదు, ఒక్క పోలీస్ కేసు లేదు అని ఆసిఫ్ వెల్లడించారు. తాను మెకానిక్ ని కాదని.. తనది వెల్డింగ్ షాప్ అని వెల్డింగ్ పనులు చేస్తూ జీవిస్తున్నాని తెలిపారు. రియాజ్ ఎన్ కౌంటర్ పై ఫ్యాక్ట్‌రైడింగ్ కమిటీ నాపై దుష్ప్రచారం చేస్తుంది అని ఆసిఫ్ మండిపడ్డారు.

# బండి సంజయ్ మరో సంచలన నిర్ణయం

మొదటిపేజీ తరువాయి

చెల్లించాలని నిర్ణయించు కున్నారు. ఆ మొత్తాన్ని తన వేతనం నుండి చెల్లించాలని నిర్ణయించారు. ఈ మేరకు ఆయా జిల్లాల కలెక్టర్లకు లేఖలు పంపారు. వాస్తవానికి బండి సంజయ్ కేంద్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి పేద విద్యార్థులకు బాసటగా నిలుస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులతోపాటు సరస్వతి శిశు మందిరాల్లో చదువుకునే విద్యార్థులుసహా దాదాపు 20 వేల మందికి ‘మోడీ గిఫ్ట్‘ పేరుతో బ్రాండెడ్ సైకిళ్లను పంపిణీ చేశారు. అతి త్వరలోనే సర్కారీ స్కూళ్లలో 9వ తరగతి చదువుకునే విద్యార్థులకు సైతం సైకిళ్లను పంపిణీ చేస్తామని ప్రకటించారు. అట్లాగే వచ్చే ఏడాది విద్యా సంవత్సరం ఆరంభంలోనే ’మోడీ కిట్స్’ పేరుతో విద్యార్థులందరికీ స్కూల్ బ్యాగ్, నోట్ బుక్స్, జామెట్రీ బాక్స్, పెన్ను, పెన్సిళ్లు, స్టీల్ వాటర్ బాటిల్ ను పంపిణీ చేయబోతున్నారు.

# జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ బెదిరింపులు

మొదటిపేజీ తరువాయి

అన్నారని గుర్తుచేశారు. శాంతి భద్రతలు కఠినంగా అమలుచేశారని తెలిపారు. దీనివల్ల హైదరాబాద్‌కు పెద్ద ఎత్తున పెట్టుబడులు వచ్చాయని పేర్కొన్నారు. హైదరాబాద్‌లో ఐటీ రంగం విస్తరించిందని అన్నారు. కేసీఆర్ పాలనలో పారిశ్రామికరంగం, రియల్ ఎస్టేట్ రంగం పెరిగిందని తెలిపారు. కేసీఆర్ పాలనలో పెట్టుబడులకు తెలంగాణ గేట్‌వే ఆఫ్ ఇండియాగా ఉంటే.. కాంగ్రెస్ పాలనలో హైదరాబాద్ గన్ కల్చర్‌కు అడ్డగా మారిందని బాల్క సుమన్ విమర్శించారు.జూబ్లీహిల్స్ అనేది సంగమం లాంటి నియోజకవర్గమని బాల్క సుమన్ అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి ప్రవర్తన ఎలా ఉందో ఆలోచించుకోవాలని సూచించారు. కేసీఆర్ నాయకత్వంలో హైదరాబాద్ వేగంగా అభివృద్ధి చెందిందని తెలిపారు. హైదరాబాద్ ప్రగతి తెలంగాణ పురోగతికి దోహదపడిందని అన్నారు. హైదరరాబాద్ లో ప్రత్యేక శ్రద్ధ పెట్టి పనిచేసినందుకు .. 2018లో అత్యధిక సీట్లు వచ్చాయని తెలిపారు. రెండు సందర్భాల్లో జీహెచ్‌ఎంసీ ఎన్నికల్లో మేయర్, డిప్యూటీ మేయర్ బీఆర్ఎస్ కైవసం చేసుకుందని అన్నారు.కాంగ్రెస్ పాలనలో తిరోగమన దిశగా కొనసాగుతోందని బాల్క సుమన్ విమర్శించారు. వడ్లు కొనుగోలు కేంద్రాలు ప్రారంభించలేదని అన్నారు. అకాల వర్షాలతో రైతులు ఇబ్బందులు పడుతుంటే మంత్రి, ఎమ్మెల్యేలు నియోజకవర్గాల్లో తిరగడం లేదని మండిపడ్డారు.ఆరు గ్యారంటీలు అన్నారని.. ఒక్క గ్యారంటీ కూడా అమలుకు నోచుకోలేదని తెలిపారు. రైతు డిక్లరేషన్ అన్నారని.. రైతులకు ఏమైనా చేశారా అని ప్రశ్నించారు. నిరుద్యోగులపై లాఠీచార్జ్ చేశారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి పాలనను గాలికి వదిలేశారని విమర్శించారు. మంత్రివర్గం మొత్తం జూబ్లీహిల్స్‌లో దిగారని.. జూబ్లీహిల్స్‌ను రణరంగంగా మార్చేశారని అన్నారు. ఆడబిడ్డ కన్నీళ్లపై డ్రామా అని మంత్రులు మాట్లాడుతున్నారని.. గోపీనాథ్ కూతుళ్లు ప్రచారం చేస్తే వాళ్లపై కేసులు పెడుతున్నారని మండిపడ్డారు.

# బీహార్‌లో ఎన్‌డిఏ కూటమిదే విజయం

మొదటిపేజీ తరువాయి

అని అన్నారు. ప్రజల్లో కనిపిస్తున్న మార్పునకు ఇది సంకేతం అన్నారు. ’ఆటవిక రాజ్య’ నేతలు చిత్తుచిత్తుగా ఓడిపోవడం ఖాయమని జోస్యం చెప్పారు. బిహార్లో తాను ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నప్పుడు ప్రతిచోటా మునుపటి సభ కంటే భారీగా ప్రజలు వస్తున్నారని, ముఖ్యంగా మహిళలు పెద్దఎత్తున పాల్గొంటున్నారని చెప్పారు. బిహార్‌లో భాజపా-ఎన్డీయే మహిళా కార్యకర్తల్ని ఉద్దేశించి మంగళవారం ఆయన నమో యాప్ ద్వారా ప్రసంగించారు. ’మేరే బూత్.. సబ్‌సే మజ్‌బూత్’ అనే సంకల్పంతో భాజపా మహిళా కార్యకర్తలు అమోఘమైన కృషి చేస్తున్నారని ప్రధాని ప్రశంసించారు. బిహార్ ఎన్నికలను నేనెంతో క్షుణ్నంగా పరిశీలిస్తున్నాను. అందువల్ల ఎన్డీయేదే గెలుపు అని ఖాయంగా చెప్పగలను. విజయంపై నాకెలాంటి సందేహం లేదు. పోలింగ్ మాత్రం ఇంకా పెరగాలని కోరుకుంటున్నాను. మహిళల సులభతర జీవనాన్ని మెరుగుపరడానికి, వారికి సాధికారత కల్పించడానికి ఎన్డీయే సర్కారు కట్టుబడి ఉంటుందని ఆయన చెప్పారు. ఎన్డీయే విజయం కోసం బిహార్ ప్రజలు ఉత్సాహంగా ఎదురుచూస్తున్నారని చెప్పిన ఓ మహిళతో మోదీ మాట్లాడుతూ- పేదలు, దళితులు, మహా దళితులు, బీసీలు, అత్యంత వెనుకబడిన వర్గాల్లోనూ ఇదే భావన ఉందని అన్నారు.

# కాంగ్రెస్‌ను ప్రజలు నమ్మడం లేదు

మొదటిపేజీ తరువాయి

ఎలాంటి అవగాహనా ఒప్పందం జరగలేదని తేల్చిచెప్పారు. కేసీఆర్ గతంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో కేంద్ర మంత్రిగా పనిచేశారని.. కాంగ్రెస్, భారత రాష్ట్ర సమితి మధ్యనే అవగాహన కుదిరిందని వ్యాఖ్యానించారు. రాష్ట్రంతో పాటు జూబ్లీహిల్స్‌లోనూ ప్రజలు మార్పు కోరుకుంటున్నారని చెప్పారు.

# మరికొంత తగ్గిన బంగారం వెండి

మొదటిపేజీ తరువాయి

22 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర రూ.1,12,450 వద్ద కొనసాగుతోంది. వెండి ధరల్లో కూడా భారీగా కోత పడింది. కిలో వెండి ధర రూ.3200 మేర తగ్గి రూ.1,50,900కు చేరుకుంది. అంతర్జాతీయ మార్కెట్‌లో బంగారం ధరలు హెచ్చుతగ్గులకు లోనవుతున్నాయి. ఔన్స్ 24 క్యారెట్ బంగారం ధర 3,969 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. ఇక డాలర్ సూచీ 0.12 శాతం మేర పెరిగి 99.99కు చేరుకుంది. గత మూడు నెలల్లో ఇదే గరిష్ఠం. దీంతో, పసిడి, వెండి ధరలు దిగొస్తున్నాయి. ఈ వారమంతా బంగారం ధరల్లో దిద్దుబాట్లు తప్పవనేది మార్కెట్ వర్గాల అంచనా.

# కుటుంబ కలహాలతో బిడ్డతో సహా తల్లి ఆత్మహత్య


మొదటిపేజీ తరువాయి

గుర్తించారు. లేక్ పోలీసుల వివరాల ప్రకారం..పాతబస్తీలో నివాసముంటూ వ్యాపారం చేస్తున్న పృథ్వీలాల్, చార్టెడ్ అకౌంటెంట్‌గా పనిచేస్తున్న కీర్తిక అగర్వాల్(28) దంపతులు. వీరికి రెండేళ్ల కుమార్తె బియ్యారా ఉంది. దంపతుల మధ్య గొడవలతో ఆమె ఏడాదిన్నర కిందటే బహదూర్‌పురలో నివాసముంటున్న తల్లిదండ్రుల వద్ద కుమార్తెతో కలిసి ఉంటోంది. ఈనెల 2న హుస్సేన్‌సాగర్‌లో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డారు. సోమవారం నెక్లెస్ రోడ్డులోని నీరా కేఫ్ సమీపంలో మృతదేహాన్ని గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. వివరాలు లభ్యం కాకపోవడంతో మార్చురీకి తరలించి పోలీసులు దర్యాప్తు చేపట్టారు. తమ కుమార్తె, మనుమరాలు కనిపించడం లేదని ఆమె తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేశారు. ఈ క్రమంలో ఆత్మహత్యకు పాల్పడిన మహిళ కీర్తిక అగర్వాల్‌గా గుర్తించిన ఆమె తల్లిదండ్రులకు సమాచారం అందించారు. ఆమె తన కుమార్తెతో కలిసి ఆత్మహత్యకు పాల్పడి ఉంటుందని భావించి పరిశీలించగా మంగళవారం పాప మృతదేహాన్ని గుర్తించారు.



# మంథని షిరిడి సాయి ఆలయంలో సామూహిక హారతి

మంథని. నవంబర్ 05(ఆకాంక్ష) : మంథని పట్టణంలోని తమ్మి చెరువుకట్ట వీధిలో గల శ్రీ షిర్డీ సాయిబాబా ఆలయంలో కార్తీక పౌర్ణమి పుణ్య తిథిని పురస్కరించుకొని బుధవారం మన ఇంటి హారతి కార్యక్రమానికి భక్తులు విశేష సంఖ్యలో హాజరయ్యారు. మహిళలు తమ ఇంటి నుండి మంగళహారతి తీసుకువచ్చి స్వామివారికి సమర్పించారు. ఉదయం 6 నుండి 6-30 వరకు సామూహికంగా నిర్వహించిన ఈ కార్యక్రమం భక్తులను మంత్రముగ్ధులను చేసింది. ఆలయ అర్చకులు రామడుగు సాయి శ్రీనివాస్ 45 నిమిషముల పాటు శేజ హారతి కార్యక్రమాన్ని నిర్వహించారు. బాబా ఆలయంలో హారతి కార్యక్రమంలో పాల్గొంటే బాబా సంపూర్ణ కృపకు పాత్రులు అవుతారని, కార్తీక పౌర్ణమి రోజున ఆలయాల్లో దీపాలు వెలిగించడం మన సాంప్రదాయమని ఆయన తెలిపారు.



# శ్రీ లక్ష్మి నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

పెద్దపల్లిటౌన్. నవంబర్ 05(ఆకాంక్ష) : పెద్దపల్లి మండలంలోని దేవునిపల్లి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవంలో మాజీ శాసనసభ్యులు దాసరి మనోహర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివారి మొక్కులు చెల్లించి నియోజకవర్గ ప్రజలు, రైతులు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని భగవంతుని ప్రార్థించారు. అనంతరం ఆలయ కమిటీ తరపున దాసరి మనోహర్ రెడ్డి కి ఘన స్వాగతం పలికి ఆలయ అర్చకులు ఆశీర్వదించి, వారి సేవా కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగాలని ఆశీర్వచనాలు అందించారు. ఈ సందర్భంగా స్థానిక భక్తులు, మాజీ సర్పంచ్ చిట్యాల కిషన్,మాజీ ఎంపీటీసీ లక్ష్మణ్,%దీ=ూఎ% జిల్లా అధ్యక్షులు కొయ్యడ సతీష్ గౌడ్, సదయ్య, గ్రామ ప్రజలు, %దీ=ూ% నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# మరణించిన నేత్రదానం చేసి ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన కుటుంబం

### - అభినందనలు తెలిపిన మాజీ సర్పంచ్ మరియు సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు



ఓదెల.నవంబర్ 05(ఆకాంక్ష) : పెద్దపల్లి జిల్లా ఓదెల మండల కేంద్రానికి చెందిన బుద్దె కనుకమ్మ మంగళవారం రాత్రి మరణించగా సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి డాక్టర్ వేరుగు భీష్మాచారి నేత్రదానంపై వారి కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించగా వారు ఒప్పుకోవడంతో, %ూఎూ% టెక్నీషియన్ గాజుల సతీష్ ఆధ్వర్యంలో కార్నియాలు సేకరించి,ఐ బ్యాంక్ పంపించడం జరిగింది.ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన బుద్దే కనకమ్మ కుమారులు కోడండ్లు..రాజయ్య రాజక్క,సదానందం అనిత,కూతుర్లు అల్లుండ్లు. రాజక్క రాజయ్య స్వరూప-లింగయ్య, భాగ్యలక్ష్మి- రాజు సహకరించిన వారు బోడకుంటి సదానంద (కోతి) మరియు మనమలు మనమరాళ్లకు సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి ,కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి, ప్రచార కార్యదర్శి వాసు, గౌరవ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి, ముఖ్య సలహాదారులు రమేష్, ఓదెల మండల అధ్యక్షులు కొండ్ర వేణు, క్యాతం మల్లేశం, మెరుగు సారంగం, అల్లం సతీష్, కేతన్ వెంకటేశ్వర్లు,అప్పన్నపల్లి వెంకటేశ్వర్లు ,అభినందనలు ధన్యవాదాలు తెలిపారు.

# కమనీయం.. శ్రీ లక్ష్మీనృసింహుడి కళ్యాణం

### పోటెత్తిన భక్తజనం..క్యూలైన్లలో బారులు.



పెద్దపల్లిటౌన్, నవంబర్ 5(ఆకాంక్ష) : పెద్దపల్లి మండలం దేవునిపల్లి శ్రీ లక్ష్మీనృసింహస్వామి కళ్యాణం వేదపండితులు రామాచార్యులు, ఆరుట్ల శ్రీదర్ చార్యులు, కొండపాక శ్రీకాంత్ చార్యులు ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో సాంప్రదాయబద్ధంగా కళ్యాణ వేడుకలు నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుండి స్వామివారి కళ్యాణం తిలకించేందుకు భక్తులు పోటెత్తారు. స్వామివారి కల్యాణాన్ని జనం కన్నులారా వీక్షించి తనివితీరారు. అనంతరం ఆలయంలో శ్రీ లక్ష్మీనృసింహస్వామిని దర్శించుకునేందుకు భక్తులు క్యూలైన్లలో బారులు తీరారు. ఈ ఏడు కనీవినీ ఎరుగని రీతిలో పెద్ద సంఖ్యలో భక్తులు తరలి రావడంతో జాతర ప్రాంగణం కిక్కిరిసింది. పెద్దపల్లి డీసీపీ కరుణాకర్, సీఐలు ప్రవీణ్ కుమార్, అనిల్ కుమార్, ఎస్సైలు స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పెద్దపల్లి రూరల్ ఎస్సై మల్లేష్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు చర్యలు చేపట్టారు. ఆలయ కార్యనిర్వహక అధికారి శంకరయ్య, ఆలయ కమిటీ చైర్మన్ బొడ్డుపల్లి సదయ్య, ధర్మకర్తలు శ్రీపతి సుమన్, ఆడెపు శ్రీదేవి వెంకటేష్, ముదుసు శ్రీనివాస్, ఇట్యాల సతీష్, తాళ్లపల్లి రాజమౌళి, గాజుల సురేష్, కాంగ్రెస్ నాయకులు బొక్కల సంతోష్, తలారి సాగర్, నరేష్, మాజీ ప్రజా ప్రతినిధులు, మాజీ ఆలయ కమిటీ చైర్మన్లు, ధర్మకర్తలు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

# పెద్దపల్లి ఐ.టీ.ఐ కళాశాల అభివృద్ధికి రూ. 1 కోటి నిధుల మంజూరు





పెద్దపల్లిటౌన్. నవంబర్ 05(ఆకాంక్ష) : పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఐ.టి.ఐ కళాశాలలో ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు వాకర్స్ సౌకర్యార్థం నూతన వాకింగ్ ట్రాక్ మరియు కళాశాలలో హైమాక్స్ లైట్స్, టాయిలెట్స్, డ్రైనేజీ ఇతర అభివృద్ధి కార్యక్రమాలకు కోసం పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు ప్రభుత్వం తరుపున ?1 కోటి రూపాయల నిధులను మంజూరు చేపించి నందుకు వాకర్స్ అసోసియేషన్, పట్టణ ప్రజలు ఎమ్మెల్యేకు రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ బాణాసంచా కాల్చి మిఠాయిలు పంపిణీ చేసి ఘనంగా సంబరాలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..పెద్దపల్లి ఎమ్మెల్యే నిబద్ధత కలిగిన వ్యక్తి అని అసెంబ్లీ ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వ ఐ టి.ఐ కళాశాలలో నూతన వాకింగ్ ట్రాక్, హైమ్యాక్స్ లైట్లు, టాయిలెట్స్, డ్రైనేజీ వ్యవస్థ ఇతర అభివృద్ధి పనులకు రూ. 1 కోటి నిధులను మంజూరు చేపించడం గొప్ప విషయమని అన్నారు. ఎమ్మెల్యే విజయరమణ నేతృత్వంలో పెద్దపల్లి నియోజకవర్గ అభివృద్ధి పథంలోకి దూసుకుపోతోందని వారు కొనియాడారు. అడిగిన వెంటనే ఐ.టి.ఐ కళాశాలను అభివృద్ధి పరుస్తున్న ఎమ్మెల్యేకి వారందరు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ వారు, మాజీ కౌన్సిలర్లు, పెద్దపల్లి పట్టణ ప్రజలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల రక్షణకు ఎల్లవేళలా సిద్ధంగా షీ టీమ్స్

### సీపీ అంబర్ కిషోర్ ఝా




గోదావరిఖని.నవంబర్ 05(ఆకాంక్ష) : మహిళల రక్షణ, భద్రత ప్రధాన లక్ష్యంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో షీ టీమ్స్ ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉన్నాయని కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, ఐపీఎస్ తెలిపారు. మహిళలు, యువతులు ఏ సమస్య ఎదురైనా నిర్భయంగా ఫిర్యాదు చేయాలని, తక్షణమే చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. రామగుండం కమిషనరేట్ పరిధిలో రెండు షీ టీమ్ బృందాలు పనిచేస్తున్నాయని, వీటి ఆధ్వర్యంలో స్కూళ్లు, కళాశాలలు, పార్కులు, షాపింగ్ మాల్ లతో పాటు పబ్లిక్ ప్రదేశాల్లో అవగాహన కార్యక్రమాలు కొనసాగుతున్నాయని చెప్పారు. మహిళల రక్షణకు సంబంధించి రాగింగ్, ఈవ్ టీజింగ్, పోక్సో చట్టం, గుడ్ టచ్%-%బ్యాడ్ టచ్, డ్రగ్స్, బాల్య వివాహాలు, వరకట్న నిషేధ చట్టాలు, డయల్ 100 సేవలు, %ు-ూూఖీజు% యాప్ వంటి అంశాలపై విద్యార్థులు, మహిళలకు విస్తృత ప్రచారం జరుగుతోందని ఆయన వివరించారు. మహిళలు, బాలికలు ఎదుర్కొంటున్న వేధింపులు, రోడ్డుపై అసభ్య ప్రవర్తన, సైబర్ వేధింపులు వంటి సమస్యలపై నేరుగా షీ టీమ్స్‌ను సంప్రదించవచ్చని సీపీ తెలిపారు. %ు=% కోడ్, వాట్సాప్, ఆన్లైన్ ఫిర్యాదు, అలాగే రామగుండం షీ టీం నెంబర్ 6303923700, పెద్దపల్లి జోన్ నెంబర్ 8712659386, మంచిర్యాల జోన్ నెంబర్ 8712659386 లేదా డయల్ 100 ద్వారా వెంటనే సహాయం అందించబడుతుందని తెలిపారు.సైబర్ నేరాలు, మహిళలపై అసభ్యకర పోస్టులు, సైబర్ వేధింపులపై షీ టీమ్, సైబర్ పోలీస్ సంయుక్తంగా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు సీపీ అంబర్ కిషోర్ ఝా వెల్లడించారు.మహిళలు మౌనంగా ఉండొద్దు. ఎవరికైనా వేధింపులు ఎదురైనా వెంటనే ఫిర్యాదు చేయాలి. షీ టీమ్స్ ఎల్లవేళలా అందుబాటులో ఉంటాయి. భద్రత, రక్షణలో పోలీసులు మీతో ఉన్నారు" అని పిలుపునిచ్చారు.



# ఓదెల శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామిని దర్శించుకున్న ప్రముఖ న్యాయవాదులు

ఓదెల. నవంబర్ 05(ఆకాంక్ష) : పెద్దపల్లి జిల్లా లోని ప్రథమ ప్రముఖ పుణ్యక్షేత్రం అయినా ఓదెల శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామిని పలువురు న్యాయవదులు కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు.ఈ కార్యక్రమం లో కోర్ట్ %ూ. ా%. డొంకెన రవీందర్, మాజీ %+ూ.ఐూ% మూర్తి మరియు న్యాయవాది అంబాల రాజు తదితరులు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఆలయ పూజారులు సాంప్రదాయబద్ధంగా మంగళ వాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆశీస్సులు, తీర్థ ప్రసాదాలు అందజేశారు.స్వామి వారి చిత్రపటాన్ని ఆలయ అర్చకులు న్యాయవాదులకు అందజేశారు. ఒక్కసారిగా ఆలయ వాతావరణం సందడిగా మారింది..



# దళిత క్రైస్తవులకు సామాజిక న్యాయం చేయాలి

పెద్దపల్లి. నవంబర్ 05(ఆకాంక్ష) : దళిత క్రైస్తవుల కోసం లక్ష గొంతుల కార్యక్రమాన్ని పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని క్రిస్టియన్ కాలనీలోని జాయిన్ న్యూ లైఫ్ చర్చిలో మిల్లర్, పల్లె శాంతిరాజ్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆల్ ఇండియా క్రిస్టియన్ ఫెడరేషన్ స్థాపకుడు నేషనల్ ప్రెసిడెంట్ విజయ రాజు గద్దపాటి ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. 2007లో జస్టిస్ రంగనాథమిశ్రా కమిషన్ నివేదిక ప్రకారంగా దళిత నేపథ్యంలో ఉన్న క్రైస్తవులకు ఎస్సీ హొదాను మేషరతుగా కల్పించాలని అన్నారు. మతానికి కులానికి లంక పెట్టి చూడడం సరైన విధానం కాదని పేర్కొన్నారు. మోడీ ప్రభుత్వం జస్టిస్ బాలకృష్ణ కమిటీని వేసి కాలయాపన చేస్తుండడం వల్ల దళిత క్రైస్తవులకు నష్టం జరుగుతుందని తెలిపారు. రానున్న ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు క్రైస్తవులకు ఎంపిటీసీ, జడ్పీటీసీ, సర్పంచ్, మున్సిపల్ ఎలక్షన్లలోను సీట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా విజయ రాజు గారికి క్రైస్తవ సమాజ సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఐసిఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ శాంతి కుమార్, మేషక్ పాల్, పాస్టర్స్ దివాకర్, ఎన్. అశోక్ , లూకా , ఇన్ జమ్ డేవిడ్, మధు అశోక్, సుధాకర్ యేసు రత్నం, అబ్రహం, ఆదిత్య , రవి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# మార్వాడీ గో బ్యాక్ జెఏసి జిల్లా కన్వీనర్ గా సతీష్

### కో కన్వీనర్ గా కల్లెపల్లి రవి

పెద్దపల్లి. నవంబర్ 05(ఆకాంక్ష) : మార్వాడీ గో బ్యాక్ జెఏసి పెద్దపల్లి జిల్లా కన్వీనర్ గా పెద్దపల్లి పట్టణానికి పోలం సతీష్ యాదవ్, జిల్లా కో కన్వీనర్ గా పెద్దపల్లి మండలం రాఘవపూర్ కు చెందిన కల్లెపల్లి రవిని నియమించినట్లు రాష్ట్రవర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి సురేందర్ సన్నీ తెలిపారు. ఈ మేరకు బుధవారం వారికి నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సన్నీ మాట్లాడుతూ గుజరాత్, రాజస్థాన్ నుండి వచ్చిన మార్వాడీలు స్థానికుల వ్యాపార, ఉపాధి అవకాశాలను దెబ్బతీస్తున్నారని ధ్వజమెత్తారు. మార్వాడీల వల్ల రాష్ట్రంలో అనేక రంగాల్లో స్థానికులు ఉపాధి కోల్పోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మార్వాడీల ఆగడాలను అడ్డుకుని స్థానికంగా ఉన్న వివిధ వర్గాల వారికి ఉపాధి అవకాశాలు మెరుగుపడేలా తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కాగా తమపై నమ్మకంతో జిల్లా కన్వీనర్, కో కన్వీనర్ గా నియమించిన సన్నీకి సతీష్, రవి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంద భాస్కర్ యాదవ్, గద్దల వినయ్ కుమార్, బొడ్డుపల్లి రామ్మూర్తి, అలువాల రాజేందర్, బొడ్డుపల్లి రమేష్, ఆరేపల్లి మనోజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేపడుతాం

## ఏఎంసి చైర్మన్ కుడుదుల వెంకన్న...



మంథని.నవంబర్ 05(ఆకాంక్ష) : రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వరి ధాన్యం కొనుగోళ్లు చేపడుతామని మంథని ఏఎంసి చైర్మన్ కుడుదుల వెంకన్న అన్నారు. బుధవారం మంథని ఏఎంసి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏఎంసి చైర్మన్ కుడుదుల వెంకన్న సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ తో కలిసి ప్రారంభించారు. అనంతరం సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ ఎక్లాస్ పూర్ సెంటర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏఎంసి చైర్మన్ కుడుదుల వెంకన్న మాట్లాడుతూ రైతుల ఇబ్బందులు గ్రహించిన కాంగ్రెస్ ప్రభుత్వం గతంలోనే వ్యవసాయ మార్కెట్ యార్డును నిర్మించడం జరిగి%శీ%దని, దీనిని ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు సహకారంతో మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు. సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ కొన్ని ప్రత్యేక పరిస్తితుల కారణంగా ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ప్రారంభోత్సవానికి రాలేక పోయారని, వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో రైతులకు ఇబ్బంది కలగకూడదనే ఉద్దేశంతో ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, టిపిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ళ శ్రీను బాబు ఆదేశాల మేరకు ఏఎంసి, ఎక్లాస్ పూర్ వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రార%శీ%భించుకోవడం జరిగిందని తెలిపారు. వర్షాలకు ధాన్యం తడిసినప్పటికి రైతులు ఏ మాత్రం అధైర్య పడవద్దని, ప్రతీ ధాన్యం గింజను కొనుగోలు చేస్తామన్నారు. ఏ సమస్య వచ్చినా సింగిల్ విండో, ఏఎంసి పాలకవర్గం, సంఘం సిబ్బంది నిత్యం రైతులకు అందుబాటులో ఉండి పరిష్కరిస్తామన్నారు. ధాన్యం విక్రయించిన వెంటనే రైతులకు చెల్లింపులు జరుపుతామని తెలిపారు. ఎన్నికలకు ముందు మానిపేస్టో కమిటీ చైర్మన్ శ్రీధర్ బాబు మానిపేస్టో లో పెట్టిన మాదిరిగా కాంగ్రెస్ అధికారంలోకి రావడం తోనే సన్న రకం వడ్లకు క్వింటాల్ కు రూ.500 బోనస్ చెల్లింపు జరిగిందన్నారు. రైతులు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం ఉపాధ్యక్షుడు బెల్లంకొండ ప్రకాష్ రెడ్డి, డైరెక్టర్లు ఆకుల రాజబాబు, పెద్దిరాజు ప్రభాకర్, రావికంటి సతీష్ కుమార్, లెక్కల కిషన్ రెడ్డి, కొత్త శ్రీనివాస్, దాసరి లక్ష్మి-మొండయ్య, దేవల్ల విజయ్ కుమార్, ఏఎంసి ఉపాధ్యక్షుడు ముస్కుల ప్రశాంత్ రెడ్డి, ఏఎంసి డైరెక్టర్లు అంకుస్, ఓదెలు, ఊదరి శంకర్, జగన్ మోహన్ రావు, మంథని రాజు, నర్సింగరావు, గడ్డం పోచం, రావికంటి వెంకటేష్, టీజీఈఆర్సి సలహాదారు, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎలక్షన్ కో ఆర్డినేషన్ సభ్యుడు శశిభూషణ్ కాచే, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అయిలి ప్రసాద్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ముస్కుల సురేందర్ రెడ్డి, నాయకులు పేరవేన లింగయ్య, బూడిద శంకర్, ఆకుల కిరణ్, పెంటరి రాజు, సాదుల శ్రీకాంత్, ఎరుకల ప్రవీణ్, అరెల్లి కిరణ్ గౌడ్, మంథని శ్రీనివాస్, పర్వవేన మోహన్, ఆర్ల నాగరాజు, అక్కపాక సది, అయిలి శ్రీనివాస్, చొప్పకట్ల హనుమంతు, రాం రాజశేఖర్, సేమంతుల ఓదెలు, దొరగోర్ల శ్రీనివాస్, పెండ్లి ప్రభాకర్ రెడ్డి, పుల్లె రవి, కొండ మహేందర్, బొడ్డు శ్రీనివాస్, పేరవేన రాజేష్, అర్థం సదానందం, నాంపల్లి సతీష్, రాదారపు నితీష్, శైలెందర్, రంజిత్, ఇందారపు సది, మార్కెట్ కమిటి సెక్రటరీ సతీష్, సంఘ కార్యదర్శి మామిడాల అశోక్ కుమార్, పెద్ద సంఖ్య లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# విషాదంలోనూ మానవత్వం

## - అల్లెంకి భూమయ్య నేత్రదానం



పెద్దపల్లి,నవంబర్ 5 (ఆకాంక్ష) : విషాద సమయంలోనూ మానవత్వాన్ని ప్రతిబింబించే ఘనత అల్లెంకి కుటుంబానికి దక్కింది. పెద్దపల్లి రెసిడెంట్ టీచర్స్ గౌరవ సభ్యులు అల్లెంకి సత్యనారాయణ తండ్రి అల్లెంకి భూమయ్య మంగళవారం మరణించారు. అయితే ఈ విషాద సందర్భంలో ఆయన కుటుంబ సభ్యులు చూపించిన సాహసోపేతమైన మానవతా నిర్ణయం అందరికీ ఆదర్శంగా నిలిచింది. తమ తండ్రి భూమయ్య నేత్రాలను దానం చేయాలనే ఉద్దేశ్యంతో కుటుంబ సభ్యులు లయన్స్ క్లబ్ అఫ్ పెద్దపల్లి దృష్టికి విషయం తెలియజేశారు. వెంటనే లయన్స్ క్లబ్ ప్రతినిధులు %వాఎ% ప్రసాద్ కంటి ఆసుపత్రి అధికారులతో సంప్రదించి ఐ బాల్ కలెక్షన్ టెక్నీషియన్ ప్రదీప్‌ని పెద్దపల్లి పంపించారు. అనంతరం భూమయ్య రెండు నేత్రాలను సేకరించి, అవి చూపు లేని ఇద్దరు వ్యక్తులకు వెలుగునిచ్చే విధంగా %వాఎ% ప్రసాద్ హాస్పిటల్‌కు పంపించారు. విషాదంలోనూ తమ తండ్రి స్మృతిని మానవ సేవగా నిలబెట్టిన భూమయ్య కుమారులు అల్లెంకి శంకరయ్య, అల్లెంకి సత్యనారాయణ, అల్లెంకి వెంకటేశం, అల్లెంకి రాజేందర్ మరియు కుటుంబ సభ్యుల ఈ సాహసోపేత నిర్ణయాన్ని లయన్స్ క్లబ్ అఫ్ పెద్దపల్లి సభ్యులు అభినందించారు. కంటికి వెలుగు అందించడం ద్వారా మరొకరికి జీవితంలో వెలుగు నింపిన ఈ కుటుంబం చూపిన మానవతా విలువలు సమాజానికి స్ఫూర్తిదాయకమని లయన్స్ క్లబ్ ప్రతినిధులు తెలిపారు.

# పొట్యాపల్లి రైల్వే స్టేషన్‌ను అమృత్ భారత్ పథకంలో చేర్చాలి



ఓదెల,నవంబర్ 5 (ఆకాంక్ష): పెద్దపల్లి జిల్లా ఓదెల మండలంలోని పొట్యాపల్లి రైల్వే స్టేషన్‌ను అమృత్ భారత్ పథకంలో చేర్చి అభివృద్ధి చేయాలని బీజేపీ పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులు శనిగరపు రమేష్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు...పొట్యాపల్లి స్టేషన్ పురాతన చరిత్ర కలిగినదని, నిజాం నవాబు ప్రభుత్వ కాలం నాటి ఈ స్టేషన్ ద్వారా అప్పట్లోనే విస్తృతంగా లోడింగ్–అన్‌లోడింగ్ కార్యకలాపాలు జరిగేవని ఆయన గుర్తుచేశారు. అప్పట్లో ఇక్కడి నుండి నాగపూర్ వరకు మిరప ఎగుమతులు సాగేవని, బొగ్గుతో నడిచే ఇంజిన్లకు అవసరమైన నీటి వసతులు కూడా ఇక్కడే అందించేవారని తెలిపారు. ఆ కాలంలో కూడా జమ్మికుంట, పెద్దపల్లి స్టేషన్లలో ఈ సౌకర్యం లేనిదని ఆయన పేర్కొన్నారు. పొట్యాపల్లి రైల్వే స్టేషన్ పరిధిలో దాదాపు ముప్పై గ్రామాలు ఉంటాయి. వీణవంక, కాల్వ శ్రీరాంపూర్, సుల్తానాబాద్ మండలాల పలు గ్రామాల ప్రజలు ఈ స్టేషన్ ద్వారా రాకపోకలు సాగిస్తుంటారు. వారంలో రెండు రోజుల పాటు మాత్రమే రైళ్లు నడుస్తున్నాయని, దీన్ని కారణంగా చూపి స్టేషన్‌ను నిర్వీర్యం చేయడం తగదని అన్నారు. పొట్యాపల్లిలో పోలీస్ స్టేషన్, జాతీయ బ్యాంకులు, సింగిల్ విండో సౌకర్యం, గోదాములు, పోస్టాఫీస్ వంటి అన్ని సదుపాయాలు ఉన్నాయని, ఈ సదుపాయాలు ఉన్న ప్రాంతాన్ని విస్మరించడం ప్రజలకు నష్టం కలిగిస్తుందని తెలిపారు. రైల్వే ఉన్నతాధికారులు గత చరిత్రను, ప్రస్తుత అవసరాలను పరిగణలోకి తీసుకుని సమగ్ర పరిశీలన జరిపి పొట్యాపల్లి రైల్వే స్టేషన్‌ను అమృత్ భారత్ పథకంలో చేర్చి అభివృద్ధి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఇక పొట్యాపల్లి పరిసర గ్రామాల ప్రజలు కూడా అదే డిమాండ్‌ను ఉద్ఘాటిస్తూ, రైల్వే ఉన్నతాధికారులు త్వరితగతిన స్పందించి స్టేషన్‌ను సందర్శించి అభివృద్ధి చర్యలు ప్రారంభించాలని కోరుతున్నారు.


# 119 నియోజకవర్గాలుఏరామగుండం...

## - ఆయన కాలు మోపితే ఎమ్మెల్యే నాట...

## - అందుతే జుట్టు అందకపోతే కాళ్లు పట్టుకునే పరిస్థితి...!

## - నాడు దేవుళ్లు అన్న నాయకులే నేడు దయ్యాలయ్యారా...





ఆకాంక్ష ప్రత్యేక ప్రతినిధి : ఆయన ఏ నాయకుడి దగ్గర కాలు మోపితే, ఆయన ఏ నాయకుడి దగ్గర అడుగు పెడితే ఆ నాయకుడు ఎమ్మెల్యేగా గెలుస్తాడట... వచ్చే ఎన్నికల్లో ఎక్కడైనా ఎవరైనా ఎమ్మెల్యేగా గెలవాలంటే భూత ఆ భూత కల్పన నాయకుడి అడుగు కోసం ఆరాట పడాల్సిందే... ఈయన అడుగు వేస్తే అంత మహత్యం జరిగినప్పుడు ఈయన లేఖ ఆయన కుటుంబ సభ్యులను పోటీలో దిప్పి అడుగు పెట్టొచ్చు కదా... ఇంకొక్కరి నాయకుల మీద ఆధారపడాల్సిన అవసరం ఏముంది... తిరగడానికి గిఫ్ట్ గా వచ్చిన లక్షల రూపాయల విలువ చేసే లగ్జరీ కారు... లగ్జరీ జీవితం ఎలా వచ్చింది... వివరాల్లోకి వెళ్తే...రామగుండం నియోజకవర్గంలో కొంత మంది ఆయా పార్టీలో పనిచేసి ఆయా పార్టీల జెండాలను మోసి ప్రజాప్రతినిధుల మెప్పు పొందటమే కాకుండా వారితో లబ్ధి పొంది చివరికి వారు ఓటమి పాలు కాగానే మరో పార్టీలోకి వెళ్లి తల్లి పాలు తాగి రొమ్ము గుద్దినట్లు అనే సామెత మాదిరిగా నాడు అదే పార్టీలో ఉండి వారి జెండా మోసి వారికి వత్తాసు పలికి చివరికి వారి స్వార్థ ప్రయోజనాల కోసం ప్రస్తుతం ఏదైతే అధికారంలోకి వస్తుందో ఆ పార్టీలో చేరి ఇష్టానుసారంగా నాడు అన్నం పెట్టిన నేతలనే విమర్శిస్తున్న వైనం చూస్తుంటే ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు. ఎవరు డబ్బులు ఇస్తే వారే దేవుళ్ల అనే విమర్శలు వినిపిస్తున్నాయి. కొంత మంది ప్రతిపక్ష పార్టీల నుండి అధికార పార్టీలో చేరిన వెంటనే ప్రతిపక్షంలో అనుభవించిన సంగతులు వారు చేసిన మేలులు మరిచిపోయి అన్నం పెట్టినోనికే సున్నం పెట్టే సామెత మాదిరిగా, అధికార పార్టీలో చేరగానే ఇక కొండంత బలం వచ్చినట్లు గల్లి స్థాయి నాయకుడి నుంచి నియోజ కవర్గ స్థాయి నాయకుల వరకు జిల్లా స్థాయి నాయ కుల వరకు ఇష్టానుసారంగా మాట్లాడుతూ ప్రతివక్ష పార్టీలను వారికి అన్నం పెట్టిన నేతలను విమర్శించడం ఎంతవరకు సమంజసం అని వారి విజ్ఞతకే వదిలేయాలని పలువురు ప్రజలు భావిస్తున్నారు. కొంత మంది అవకాశం కోసం అధికార పార్టీ ప్రజాప్రతినిధి మన్ననలు పొందాలనే సంకల్పంతో మధ్యలో పార్టీలో చేరి సొంత పార్టీ కొంత మంది సీనియర్ నాయకులను సైతం లెక్కచేయకుండా వారి ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న తీరుపై సొంత పార్టీ నాయకులకు విమర్శించడం హాస్యాస్పదంగా మారుతుంది. సొంత పార్టీ వర్గాలే అంతర్గతంగా వీళ్ళు నిన్నగాక మొన్న వచ్చి మమ్మల్ని ఇబ్బందులు గురిచేస్తున్నారని భావిస్తున్న వైనం చూస్తుంటే ఎద్దొచ్చి మరో దాన్ని హెచ్చరించినట్లే అనిపిస్తుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. కొందరు ప్రతిపక్షం నుంచి వచ్చిన బుడుత నాయకులు సైతం ఇక్కడ గల్లాలు ఎగిరేసుకొని తెల్ల బట్టలు వేసుకోగానే బూడిద బంగారంలో కొన్ని డబ్బులు రాగానే ఇక వారికి కొండంత అండ అనే విధంగా ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ ఏ పార్టీలో ఉండి ప్రజలం పొందారో ఆ పార్టీ నాయకున్ని కించపరిచే విధంగా మాట్లాడడం వీడియోలు రిలీజ్ చేయడం ఎంతవరకు సమంజసం ఆ నేతకే తెలివాలని పలువురు విమర్శిస్తున్నారు. ఏ ఎండకు ఆ గొడుగు పడుతున్న నేతలు ఎప్పుడూ ఏ పార్టీలో ఉంటారో తెలియని పరిస్థితి ఇక్కడ దాకరించింది. అలాంటి వారు సైతం మాట్లాడడం ఎంత వరకు సమంజసమో వారికే అర్థం కావాలి వారి విజ్ఞతకే వదిలేస్తున్నామనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. రేపు సదరు నాయకులు ఓడిపోయిన మళ్లీ ఇదే పరిస్థితి కొనసాగుతుందని ఈ నేతల దుస్థితి ఇదేనని ఈ నేతల భవిష్యత్తు బంగారం కావాలంటే ఏ ఎండకు ఆ గొడుగు పట్టాలనే సామెతకు వీరు మాత్రం నిలువుటద్దంగా నిలుస్తారనేది అక్షర సత్యం...

# డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడగా, పోలీసుల వ్యవహారంతో మనస్తాపం...

## - పోలీస్ స్టేషన్ ఎదుట పెట్రోల్ పోసుకుని వ్యక్తి ఆత్మహత్య



హైదరాబాద్, నవంబర్ 5 (ఆకాంక్ష) : మల్కాజ్‌గిరి పోలీస్ స్టేషన్ పరిధిలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో అదుపులోకి తీసుకున్న వ్యక్తి, పోలీసులు తాను ఎదుర్కొన్న తీరుతో తీవ్ర మనస్తాపానికి గురై ఆత్మహత్యకు పాల్పడిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. వివరాల ప్రకారం, సింగిరెడ్డి మీన్ రెడ్డి (32) అనే యువకుడు బుధవారం రాత్రి డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో మల్కాజ్‌గిరి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా అతనికి 120 రీడింగ్ నమోదైనట్టు పోలీస్ వర్గాలు వెల్లడించాయి. ఆపై స్టేషన్‌కు తరలించిన మీన్ రెడ్డిని పోలీసులు మందలించగా, అతడు తీవ్రంగా మనస్తాపానికి గురైనట్లు సమాచారం. అర్ధరాత్రి 2 గంటల సమయంలో అతడు కుషాయిగూడ పోలీస్ స్టేషన్ ఎదుటకు వచ్చి, ఒంటిపై పెట్రోల్ పోసుకుని తానే తాను నిప్పంటించుకున్నాడు. ఈ ఘటన క్షణాల్లోనే అక్కడున్న వారిలో ఆందోళన రేపింది. స్థానికులు మంటలు ఆర్పడానికి ప్రయత్నించినప్పటికీ అప్పటికే మీన్ రెడ్డి దేహం పూర్తిగా దగ్ధమైంది. వార్త తెలుసుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై కుషాయిగూడ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ప్రాథమిక దర్యాప్తులో, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో అదుపులోకి తీసుకున్న తర్వాత పోలీస్ స్టేషన్‌లో అతనికి ఎదురైన వ్యవహారం కారణంగా మనస్తాపానికి గురై ఈ దారుణానికి పాల్పడ్డాడని అనుమానిస్తున్నారు. ఈ ఘటనతో స్థానికుల్లో తీవ్ర చర్చ నెలకొంది. పోలీస్ కస్టడీలో లేదా అధికారుల ప్రవర్తన వలన ఈ ఘటన జరిగిందా? లేక వ్యక్తిగత కారణాల వల్లనా అన్న దానిపై వివిధ కోణాల్లో దర్యాప్తు కొనసాగుతోంది. స్థానికులు ఈ ఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, పోలీసుల నిర్లక్ష్యమే కారణమని ఆరోపిస్తున్నారు. మరోవైపు ఉన్నతాధికారులు సంఘటనా స్థలాన్ని సందర్శించి వివరాలు సేకరిస్తున్నారు.

# మాజీ మంత్రివర్యులు హరీష్ రావుకు పలువురి సంతాపం...



మెదక్,నవంబర్ 5 (ఆకాంక్ష) : మాజీ మంత్రివర్యులు, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావుని పలువురు నేతలు మర్యాదపూర్వకంగా కలసి సంతాపం తెలిపారు. పాపన్నపేట మాజీ సర్పంచ్‌ల ఫోరమ్ అధ్యక్షులు కుమ్మరి జగన్, కొత్త లింగయిపల్లి మండల పార్టీ సెక్రటరీ మరియు %వీూజ% సభ్యులు వెంకటేశం, కొత్త లింగయిపల్లి మాజీ సర్పంచ్ నవీన్ గౌడ్, ఎనకాపల్లి సర్పంచ్ మల్లేశం,ఏడుపాయల గ్రామానికి చెందిన శ్రీనివాస్ గౌడ్, %వీ౯ూా% రాష్ట్ర నాయకులు దండోళ్ళ శామ్యూల్ మాదిగ తదితరులు ఈ సందర్భంగా పాల్గొన్నారు. హరీష్ రావును స్వయంగా కలసిన వీరు ఆయన కుటుంబానికి సానుభూతి తెలియజేస్తూ ధైర్యంగా ఉండాలని కోరారు. ఇటీవల కుటుంబంలో చోటు చేసుకున్న దుర్ఘటనపై చర్చిస్తూ, హరీష్ రావుకి తమ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

# ప్రభుత్వ అధికారిక కార్యక్రమాల్లో ఎమ్మెల్యే సతీమణికి 'కేం పని?

## - ప్రజలు ఎన్నుకున్న ప్రజాప్రతినిధి ఎక్కడ...?
## - ఎమ్మెల్యే భార్య వ్యవహారంపై బీఆర్ఎస్ నేతల మండిపాటు...




గోదావరిఖని.నవంబర్05(ఆకాంక్ష) : రామగుండం నియోజకవర్గంలోని పాలకుర్తి మండలం ఈసాలతక్కళ్లపల్లిలో నిర్వహించిన ప్రభుత్వ అధికారిక కార్యక్రమాలపై బీఆర్ఎస్ నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే భార్య అధికారులతో కలిసి ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొనడంపై వారు మండిపడ్డారు.బుధవారం గ్రామశాఖ అధ్యక్షుడు బండి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ అధికార ప్రతినిధి ముల్కల కొమురయ్య మాట్లాడుతూ..అధికారులు నిర్వహించే అధికారిక కార్యక్రమాల్లో ఎమ్మెల్యే భార్యకేం పని? ప్రజలు ఎన్నుకున్న ప్రజాప్రతినిధి ఎక్కడ? అని ప్రశ్నించారు.అధికారుల మధ్య ఎమ్మెల్యే భార్యే ఆధిపత్యం చాటుకుంటూ అన్ని పనుల్లో తానే ప్రధానంగా వ్యవహరిస్తోందని ఇది ప్రజాస్వామ్యానికి అవమానం అని తీవ్రంగా విమర్శించారు. ఇందిరమ్మ ఇళ్లకు ముగ్గులు వేయడం, కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం వంటి ప్రభుత్వ కార్యక్రమాలను ఆమె వ్యక్తిగత ప్రచారానికి వేదికగా మార్చుకుంటోందని అన్నారు. అధికారులను తన నియంత్రణలో ఉంచుకోవడం ద్వారా ప్రజల దృష్టిలో ప్రభుత్వ పనితీరు పరాభవం చెందుతోందని ఆరోపించారు.అభివృద్ధి పేరుతో ఎటువంటి పనులు జరగకపోయినా, అధికారులతో కలసి ఫోటోలు దిగడం, మైకులు పట్టుకోవడం మాత్రమే జరుగుతోందని ఆయన విమర్శించారు. నియోజకవర్గంలోని గ్రామాల రహదారులు దెబ్బతిన్నాయి, డ్రైనేజీ పనులు ఆగిపోయాయి, విద్యుత్ సమస్యలు తీవ్రమయ్యాయి. అయినప్పటికీ అధికారిక కార్యక్రమాల్లో వ్యక్తిగత ప్రచారం మాత్రం జోరుగా సాగుతోందని కొమురయ్య మండిపడ్డారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో బసంత్‌నగర్%–%పాలకుర్తి రహదారి నిర్మాణానికి మంజూరైన నిధులు ఎక్కడ ఖర్చయ్యాయో ఇప్పటికీ తెలియదని ఆయన ప్రశ్నించారు.రెండు సంవత్సరాలుగా ఈసాలతక్కళ్లపల్లి గ్రామంలో జరిగే సమ్మక్క%–%సారలమ్మ జాతర అభివృద్ధి కోసం ప్రకటించిన రూ.50 లక్షల నిధులు ఇప్పటికీ రాలేదు. పనులు ఎప్పుడు పూర్తి చేస్తారో ప్రజలకు స్పష్టత ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో కానుగుల శ్రావణ్, కుడుకా రాజయ్య, తీగల కొమురయ్య, నెరువట్ల రాయలింగు, హుసేన్, గుళ్ళ శ్యామ్‌సుందర్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తులతో కిటకిటలాడిన ఏడుపాయల వనదుర్గ అమ్మవారి ఆలయం






మెదక్, నవంబర్ 5(ఆకాంక్ష) : మెదక్ జిల్లా పాపన్నపేట మండలం నాగ్సన్‌పల్లి గ్రామ శివారులో ఉన్న ఏడుపాయల వనదుర్గ అమ్మవారి ఆలయం కార్తీక పౌర్ణమి సందర్భంగా భక్తులతో కిటకిటలాడింది. అమ్మవారు స్వయంగా వెలిసిన పవిత్ర స్థలమని నమ్మే భక్తులు ఈరోజు తెల్లవారు జామున నుంచే భారీ సంఖ్యలో తరలివచ్చారు.కర్ణాటక, మహారాష్ట్ర, షోలాపూర్, హైదరాబాద్ సహా తెలంగాణలోని పలు ప్రాంతాల నుండి భక్తులు వచ్చి అమ్మవారి దర్శనం చేశారు. ముందుగా మంజీరా నది పాయ వద్ద పవిత్ర స్నానాలు ఆచరించి, వనదుర్గ అమ్మవారికి ఓడిబియ్యాలు, బోనాలు, కంకణాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.భక్తులు తమ కోరికలు తీరుస్తుందని విశ్వాసంతో అమ్మవారిని ఆరాధించారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా సాయంత్రం మహిళలు ప్రమిదలు వెలిగించి మంజీరా నీటిలో వదిలే ఆచారాన్ని ఘనంగా నిర్వహించారు. ఆ దృశ్యాలు పౌర్ణమి చంద్ర కాంతిలో అద్భుతంగా మెరుస్తూ ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పాయి.భక్తుల రాకను దృష్టిలో పెట్టుకొని ఆలయ అధికారులు, పోలీస్ శాఖ ముందస్తు ఏర్పాట్లు చేపట్టాయి. ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ సదుపాయాలు, తాగునీరు, వైద్య సేవలు వంటి ఏర్పాట్లు సక్రమంగా జరిగాయి. స్థానిక వాలంటీర్లు కూడా సేవ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.కార్తీక మాసంలో ఏడుపాయల వనదుర్గ అమ్మవారి దర్శనం చేస్తే పాపాలు క్షమింపబడి, సుఖసంతోషాలు కలుగుతాయని భక్తులు నమ్ముతారు. పౌర్ణమి రాత్రి సుదీర్ఘంగా జపాలు, దీపారాధనలతో ఆలయ పరిసరాలు కాంతులతో కళకళలాడాయి.

# చిక్కబళ్లాపూర్ జిల్లాలో దారుణం...

## - అక్రమ సంబంధం కోసం మహిళ వేధింపులు భరించలేక యువకుడు ఆత్మహత్య





చిక్కబళ్లాపూర్, నవంబర్ 5(ఆకాంక్ష) : చింతామణి తాలూకాలోని మూడచింతలహళ్లి గ్రామంలో ఘోర విషాదం చోటుచేసుకుంది. అక్రమ సంబంధం కోసం ఒక మహిళ పదేపదే వేధించడంతో ఓ 19 ఏళ్ల యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన గ్రామంలో కలకలం రేపింది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...మూడచింతలహళ్లి గ్రామానికి చెందిన నిఖిల్‌కుమార్ (19) అనే యువకుడు గత కొన్ని రోజులుగా మానసికంగా తీవ్ర ఒత్తిడిలో ఉన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. అదే గ్రామంలో నివసించే శారద (38) అనే మహిళ, భర్తకు విడాకులు తీసుకొని ఇద్దరు పిల్లలతో ఉంటూ నిఖిల్‌పై అనుచిత ఆసక్తి చూపుతూ, అతడిపై ఒత్తిడి తీసుకురావడం ప్రారంభించింది. అక్రమ సంబంధం పెట్టుకోవాలని పలుమార్లు వేధించిందని మృతుడి కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు.నిఖిల్‌ను శారద తరచుగా బయటకు పిలిచేది. గ్రామస్తులు చూస్తుండగానే అతనితో తిరగడం, అనుచిత ప్రవర్తనతో వేధించడం వంటివి చేస్తుండేదని గ్రామస్తులు తెలిపారు. ఆమె తల్లిదండ్రులు కూడా ఈ వ్యవహారాన్ని వ్యతిరేకించినా శారద వెనక్కి తగ్గలేదని సమాచారం.ఇటీవలి రోజుల్లో శారద ఒత్తిడి మరింత పెరగడంతో మానసికంగా తట్టుకోలేక నిఖిల్ తీవ్ర నిరాశకు గురైనట్లు పోలీసులు తెలిపారు. మంగళవారం రాత్రి నుంచి ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు వెతికినపుడు బుధవారం ఉదయం చింతామణి సమీపంలోని కాచహళ్లి సరస్సు దగ్గర చెట్టుకు వేలాడుతూ యువకుడి మృతదేహం కనిపించింది.సమాచారం అందుకున్న చింతామణి పోలీసులు ఘటనాస్థలానికి చేరుకొని మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మృతుడి కుటుంబసభ్యులు, గ్రామస్థులు ఆ మహిళపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.ఈ ఘటనతో మూడచింతలహళ్లి గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. యువకుడి మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

మహిళ వేధింపులే ప్రాణం తీసినట్లుగా పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

# రాష్ట్రంలో ఫీజు రియంబర్స్మెంట్ ఎత్తివేసే కుట్ర

## - బిసిసంక్షేమసంగం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య



హైదరాబాద్ నవంబర్ 5 (ఆకాంక్ష) : రాష్ట్రంలో ఫీజు రియంబర్స్మెంట్ ఎత్తివేసే కుట్ర జరుగుతుందని రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య ఆరోపించారు. బుధవారం హైదరాబాద్, బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ..ఎన్నో ఏళ్ల పోరాట ఫలితంగా ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ఆ పథకాన్ని తీసుకొచ్చారని ఆర్ కృష్ణయ్య గుర్తు చేశారు. ఎస్సీ , ఎస్టీ, బీసీ మైనార్టీలు ఫీజు రియంబర్స్మెంట్ పథకం ద్వారా ఉన్నత చదువులు చదివి , గొప్ప స్థాయిలో స్థిరపడ్డారని తెలిపారు. కాంట్రాక్టర్లకు వేల కోట్లు విడుదల చేస్తున్న ప్రభుత్వానికి , విద్యార్థుల భవిష్యత్ కనిపించడం లేదా అని ఆర్ కృష్ణయ్య ప్రశ్నించారు. సమస్య పరిష్కారానికి ప్రయత్నం చేయకుండా కాలయాపనకే ప్రభుత్వం కమిటీ ఏర్పాటు చేసిందని విమర్శించారు. ఫీజు రీయింబర్స్ మెంట్ నిధులు విడుదల చేయకుండా ప్రభుత్వం సమస్యను పక్కదారి పట్టించడానికి విజిలెన్స్ దాడులు చేపిస్తోందని కృష్ణయ్య ఆరోపించారు. ఫీజుల సమస్యలను చర్చించడానికి వెంటనే అఖిలపక్షం ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వైఖరి మార్చుకొని , పెండింగ్ బకాయిలు చెల్లించాలని కోరారు. లేనిపక్షంలో ప్రజా వ్యతిరేకతను చవిచుదవలసి వస్తుందని హెచ్చరించారు. ఈ సమావేశం లో బీసీ సంఘం నేతలు మణికంఠ, రాజు నేత, రాజేందర్, అనంతయ్య, మోడీ రాం దేవ్, బాలయ్య, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ సాంకేతిక నిర్వహణ సంస్థ ( ఆత్మ) కమిటీ చైర్మన్ గా పైడిపాల సూరిబాబు






కాకినాడ జిల్లా / జగ్గంపేట నవంబర్ 5: జగంపేట మండలం మల్లిశాల గ్రామానికి చెందిన క్లస్టర్ ఇంచార్జ్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పైడిపాల సూరిబాబును వ్యవసాయ సాంకేతిక నిర్వహణ సంస్థ ( ఆత్మ) కమిటీ చైర్మన్ గా ప్రభుత్వం నియమించింది.

నవంబర్ 7వ తేదీ జగ్గంపేట గోకవరం రోడ్డులోని కాపు కళ్యాణ మండపంలో ప్రమాణ స్వీకార మహోత్సవానికి ఏర్పాటు చేస్తున్నారు. బుధవారం చైర్మన్ సూరిబాబు ఆహ్వాన కమిటీ సభ్యులతో కలిసి జగంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూను, ప్రత్తిపాడు శాసనసభ్యురాలు వరుపుల సత్య ప్రభను ముఖ్య అతిథులుగా ఆహ్వానించి ఆహ్వాన పత్రాలకు అందించారు. ఈ సందర్భంగా చైర్మన్ పైడిపాల సూరిబాబు మాట్లాడుతూ నాపై ఎంతో నమ్మకంతో జగ్గంపేట, ప్రత్తిపాడు నియోజకవర్గ సంబంధించిన ఆత్మ కమిటీ చైర్మన్ గా నియమించిన ఎమ్మెల్యేలు జ్యోతుల నెహ్రూ కు, వరుపుల సత్య ప్రభకు కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నానని వారి నమ్మకాన్ని ఉమ్ము చేయకుండా రైతులకు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తానని తెలియజేశారు.

ఆయన వెంట రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు, జగ్గంపేట మండల టిడిపి ప్రధాన కార్యదర్శి సర్వసిద్ధి లక్ష్మణరావు, పల్లికొండ భద్రం, నియోజవర్గ అభివృద్ధి కమిటీ డైరెక్టర్ భూపాలపట్నం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# వెన్నా శివ ఆధ్వర్యంలో గిరి ప్రదక్షిణ భక్తులకు పండ్లు,శీతల పానీయాలు వితరణ

## - ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ చేతుల మీదుగా భక్తులకు పంపిణీ



శంఖవరం,(ఆకాంక్ష న్యూస్): అన్నవరం గిరిప్రదక్షిణకు వచ్చిన భక్తులకు దాహార్తిని తీర్చుడానికి రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ వెన్నా శివ ఆధ్వర్యంలో మజ్జిగ,త్రాగునీరు వంటి శీతల పానీయాలతో పాటు పండ్లు వితరణ చేయడం అభినందనీయమని ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా కొనియాడారు. పవిత్ర కార్తీక మాసంలో కార్తీక పౌర్ణమి పర్వదినం సందర్భంగా బుధవారం ప్రముఖ పుణ్యక్షేత్రం అన్నవరం సత్యదేవుని గిరి ప్రదక్షిణకు భక్తులు పోటెత్తారు.రాష్ట్ర నలుమూలల నుండి లక్షలాది మంది భక్తులు విచ్చేయడంతో అన్నవరం జనసంద్రమైంది.గిరి ప్రదక్షిణకు వచ్చిన భక్తులకు దారి మార్గంలో రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్,రాష్ట్ర టిఎన్టియుసి ఉపాధ్యక్షులు వెన్నా ఈశ్వరుడు (శివ) కౌంటర్ ఏర్పాటు చేసి మజ్జిగ త్రాగునీరు అంటే శీతల పానీయాలతో పాటు పండ్లు ఏర్పాటు చేయగా స్థానిక ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా చేతుల మీదుగా భక్తులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వెన్నా శివ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి సహకరించిన కూటమి శ్రేణులకు,భక్తులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు పర్వత సురేష్,బద్ది రామారావు,ఈగల దేవుళ్ళు,కత్తిపూడి సొసైటీ చైర్మన్ గాబు కృష్ణమూర్తి,నాయకులు అంబటి రాంబాబు,సాధనాల లక్ష్మీబాబు,గ్రంధి చక్రి, ముప్పనబోయిన ఏసుబాబు తదితరులు పాల్గొన్నారు.

# 23 వ వార్డ్ లో కరెంట్ స్తంభాలను లైట్లను ఏర్పాటు చేస్తున్న కౌన్సిలర్ సాయి ప్రసాద్

రామచంద్రపురం , (ఆకాంక్ష న్యూస్) :- స్థానిక 23వ వార్డ్ లో బుధవారం కొత్తగా మంజూరైన 6 కరెంటు స్తంభాలను వాటికీ సంబందించిన లైట్లను కౌన్సిలర్, మున్సిపల్ ఛీఫ్ విప్ సాయి ప్రసాద్ వాడ్రేవు దగ్గర ఉండి ఏర్పాటు చేస్తున్నారు .ఈ సందర్భంగా సాయి ప్రసాద్ మాట్లాడుతూ ,ముఖ్యంగా శివాలయం ఎదురుగా ఎలక్ట్రికల్ స్తంభం పాతించి లైటు వేయించడం జరిగిందన్నారు . కార్తీకమాసం లో రాత్రివేళలు , బ్రహ్మ ముహర్త సమయం లోను ఆలయానికి వచ్చే అయ్యప్ప స్వాములు , శివ స్వాములు , వచ్చిపోయే భక్తుల కు కాంతివంతంగా వెలుతురు సమకూర్చడం కౌన్సిలర్ గా, నా బాధ్యతగా భావించి వేయిస్తున్నట్లు తెలిపారు .

# అడవి పంది దాడిలో రైతు మృతి



ములుగు జిల్లా,నవం బర్05 (ఆకాంక్ష న్యూస్): ములుగు జిల్లా/ ములుగు మండలం దేవగిరిపట్నం గ్రామంలో ని రైతు ఉదయం పూట పంట పొలం వద్దకు వెళ్లి ఎలా ఉందని చూస్తుండగా అక్కడ పొదలో ఉన్నటువంటి అడవి పందులు వచ్చి కుదురు వెంకటేశ్వర రెడ్డి (65) అనే రైతుపై దాడి చేశాయి . రైతు అక్కడికక్కడే మృతి చెందాడు పోలీసులు ఘటన స్థలం వద్దకుచేరుకొని మృతదేహాన్ని ఏరియా హాస్పిటల్ మార్చురికి తరలించారు.

# స్నేహబంధం చాటిన-చిన్ననాటి స్నేహితులు



హన్మకొండ/ కమలాపూర్, నవంబర్ 5 (ఆకాంక్ష న్యూస్): కమలాపూర్ మండలంలోని శనిగరం గ్రామంలో దేశిని సురేష్ గౌడ్ అనారోగ్య కారణాలతో అకాల మృతి చెందారు. అతని అకాల మృతితో కుటుంబ సభ్యులు అనాధాలుగా మారారు. ఇది గమనించిన సురేష్ పదవ తరగతి 1997-98 సంవత్సరమునకు చెందిన తన చిన్ననాటి స్నేహితులు మృతుని కుటుంబానికి తమ వంతు ఆర్థిక సహాయంగా 30000=00 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేస్తూ సురేష్ కుటుంబానికి ప్రగాఢసానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జగదీశ్వర్ , రామారావు,మధు,కుమారస్వామి, కవిత,శ్రీదేవి,ఉష తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం ఎక్సైజ్ సీఐ వేధింపులకు మహిళా కానిస్టేబుల్ ఆత్మహత్యాయత్నం



కొత్తగూడెం,నవంబర్ 05 (ఆకాంక్ష న్యూస్): ఈ సీఐ వేధింపులకు గతంలో ఎస్ఐ కూడా ఆత్మహత్యాయత్నం. కుటుంబసభ్యులు వెంటనే ఆసుపత్రికి తరలించడంతో ప్రాణాపాయం నుంచి బయట పడిన మహిళా కానిస్టేబుల్. కొత్తగూడెం ఎక్సైజ్ స్టేషన్ ముందు ఆందోళనకు దిగిన మహిళా కానిస్టేబుల్ కుటుంబసభ్యులు. ఈ ఆందోళనకు మద్దతు తెలిపిన మిగతా మహిళా, పురుష కానిస్టేబుళ్లతో పాటుగాఒక ఎస్ఐ. మహిళా కానిస్టేబుల్ ఆత్మహత్యా యత్నం ఒక డ్రామా అంటూ కొట్టిపారేసిన సీఐ. తనపై అందరూ తిరగబడితే వారి పేర్లు రాసి తాను ఆత్మహత్య చేసుకుంటా అని సదరు మహిళా సీఐ బెదిరింపులు. స్టేషన్లో సిబ్బంది మధ్య గొడవలు పెట్టి, తమను సీఐ వేధిస్తోందని ఎక్సైజ్ సూపరింటెండెంట్‌కు వినతిపత్రం ఇచ్చిన ఎస్ఐ, కానిస్టేబుళ్లు. ఈఘటనపై విచారణజరిపి,ఉన్నతాధికారులకు నివేదిక అందిస్తామని తెలిపిన ఎక్సైజ్ సూపరింటెండెంట్.

# బ్రిడ్జి సాధనా సమితి సభ్యుల అరెస్టు



జనగామ టౌన్, నవంబర్:05(ఆకాంక్ష న్యూస్): జనగామ మండలం గానుగుపహాడ్ చీటకోడూర్ బ్రిడ్జి సాధన సభ్యులను అదుపులోకి తీసుకొని రిమాండ్ కుతరలించినట్టు సిఐ సత్యనారాయణ రెడ్డి తెలిపారు నిన్నటి రోజున చిటకోడూరు ,గానుగు పహాడ్ బ్రిడ్జిలు నిర్మించాలని కలెక్టరేట్ వద్ద చేపట్టిన నిరసన కార్యక్రమంలో గాడిదకు కాంగ్రెస్ మంత్రుల బొమ్మను అతికించడంతో వచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ఐదుగురు సభ్యులను రిమాండ్ కు తరలించినట్లు పేర్కొన్నారు.

# మొంథా తుఫాన్ వల్ల నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

## - లేగ రామ్మోహన్ రెడ్డి



జనగామ జిల్లా/ పాలకుర్తి, నవంబర్,5 (ఆకాంక్ష న్యూస్): మొంథా తుఫాన్ వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారని ప్రభుత్వం తక్షణమే స్పందించి అధికారులను క్షేత్ర స్థాయిలో పర్యటింపజేసి రైతులను పరామర్శించి రైతులను ఆదుకోవాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగా రాం మోహన్ రెడ్డి కోరారు. ఈరోజు పాలకుర్తి మండల కేంద్రము లోని సోమేశ్వర ఫంక్షన్ హాల్ లో బీజేపీ పాలకుర్తి మండల అధ్యక్షుడు మారం రవికుమార్ సభాధ్యక్షత మీడియా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈసమావేశంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగా రాం మోహన్ రెడ్డి గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మొంథా తుఫాన్ ప్రభావం పాలకుర్తి నియోజకవర్గ వ్యాప్తంగా రైతాంగాన్ని నిండా ముంచింది అని,ఆరుగాలం కష్టించి రాత్రనక పగలనక పండించిన పంట తీరా చేతికొచ్చే సమయానికి అకాల వర్షాలు రైతులను దారుణంగా దెబ్బ తీశాయని,మొంథా తుఫాన్ వల్ల రైతులు అన్ని విధాలా తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎకరాకు పదివేల రూపాయలు నష్టపరిహారం ప్రకటించడం సరికాదని అవి రైతులకు ఏమూలకూ సరిపోవని, జరిగిన నష్టం చాలా పెద్దదని ఎకరాకు యాభై వేల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. పాలకుర్తి నియోజకవర్గంలో రైతాంగం తీవ్రంగా ఇబ్బందులు పడుతుంటే ఎమ్మెల్యే యశశ్విని రెడ్డి జూబ్లీ హిల్స్ ఎన్నికల్లో బిజీబిజీగా ఉంది అని,ఇది చాలా దుర్మార్గం అని నమ్మి ఓట్లేసిన రైతులను నట్టేట ముంచిన ఎమ్మెల్యే యశశ్విని రెడ్డి కి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పడానికి రైతాంగం సిద్ధం గా ఉన్నారని ఆయన తెలిపారు. మొంథా తుఫాను కారణంగా జరిగిన నష్టాన్ని బీజేపీ రాష్ట్ర నాయకత్వం మరియు కేంద్ర మంత్రి వర్యులు కిషన్ రెడ్డి మరియు బండి సంజయ్ గారల సహాయం తో ప్రధాని నరేంద్ర మోడీ గారి నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి జాతీయ విపత్తుగా భావించి రైతులకు నష్టపరిహారం చెల్లించే విధంగా తమ పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. చెన్నూరు, పాలకుర్తి రిజర్వాయర్ నిర్మాణ పనులు వెంటనే పూర్తి చేసి రైతులకు అందుబాటులో తీసుకురావాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో నియోజకవర్గంలో ఎమ్మెల్యే యశశ్విని రెడ్డి ని తిరగనివ్వబోమని ఎక్కడిక్కడ అడ్డుకుంటామని హెచ్చరించారు. రాబోయే రోజుల్లో పాలకుర్తి నియోజకవర్గ ప్రజల కష్ట సుఖాల్లో పాలు పంచుకొంటూ ప్రజల పక్షాన నిలబడి పోరుబాట పడుతామని, ప్రజా ఉద్యమాలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో , జిల్లా ఉపాధ్యక్షులు పల్లె కుమార్, జిల్లా కార్యదర్శి దుంపల సంపత్, ఎస్టీ మోర్చా నియోజకవర్గ కన్వీనర్ ధరావత్ శ్రీనివాస్, ఎస్టీ మోర్చా మండల అధ్యక్షుడు లకావత్ రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో ఓ కీలక డివిజన్‌లో ఏసీపీ వసూళ్ల పర్వం



హైదరాబాద్,నవంబర్05 (ఆకాంక్ష న్యూస్): ఎస్ఐలు కూడా ఆ ఏసీపీకి నెలవారి మాములు ఇవ్వాల్సిందే.. లేదంటే ఛార్జీ మెమోలు జారీ. ఆ ఛార్జీ మెమోలు తొలగించాలంటే తాను చెప్పినట్లు నడవాలని ఎస్ఐలకు వేదింపులు. మహిళలను ఆఫీసుకు తెచ్చుకోవడం.. తర్వాత వాళ్ళని గుడికి తీసుకెళ్లి, వీఐపీ ట్రీట్‌మెంట్ ఇవ్వాలని ఆలయ సిబ్బందికి హుకుం జారీ. తన పోలీస్ స్టేషన్‌లో ఏ కేసు పెట్టాలన్నా, కేసు రాజీ చేయాలన్నా తనకు వాటా ఇవ్వాల్సిందే.. ఓ కేసులో ఐదుగురిని తప్పించడానికి రూ. 50 లక్షలకు మాట్లాడి, తన వాటా కింద రూ. 25 లక్షలు తీసుకున్న ఏసీపీమరో కేసులో తన ఛాంబర్‌లో రెండు వర్గాలను కూర్చోబెట్టి రాజీ కుదిర్చి రూ. 15 లక్షలు స్వాహాహైదరాబాద్‌లో తన డివిజన్‌లో పండుగలు ప్రశాంతంగా జరిపినందుకు పోలీసులకు డబ్బులు ఇవ్వాలని వ్యాపారుల దగ్గర రూ. 5 లక్షల వసూలువైన్స్ అర్ధరాత్రి తెరిచి పెట్టేందుకు రూ. 5 వేలు, బార్లకు అయితే రూ. 10 వేలుహోటళ్లు స్థాయికి తగ్గట్టు నెలకు రూ. 10 వేల నుండి రూ. 50 వేలు ఇవ్వాల్సిందేఈ నెల వారి వసూళ్ల కోసం తన డ్రైవర్‌తో సహా నలుగురు సిబ్బందికి బాధ్యతలు అప్పగించిన ఆ ఏసీపీ.

# బుగులోని శ్రీ వెంకటేశ్వర జాతర బ్రహ్మోత్సవాలు





భూపాలపల్లి జిల్లా/ రేగొండ , నవంబర్ 5 (ఆకాంక్ష న్యూస్): భూపాలపల్లి జిల్లా / రేగొండ మండలం తిరుమలగిరి గ్రామం గ్రామ శివారులో ఎత్తైన కొండపైన కొండ గుహలో వెలిసిన బుగులోని శ్రీ వెంకటేశ్వర స్వామి ప్రతి సంవత్సరం కార్తీకమాసంలో జాతర బ్రహ్మోత్సవాలు జరుపుతారు ఈ జాతర 3 రోజులు కావడం వలన భక్తులు అధిక సంఖ్యలో గుహలో వెలిసిన వెంకటేశ్వర స్వామి దర్శనానికి వచ్చి వారి మొక్కులు చెల్లించి నా తర్వాత కొండ కింద శివలింగం ఎత్తైన కొండపైన గండ దీపం వరకు వెళ్లి భక్తులు 365 వత్తులు వెలిగించి మొక్కలు చెల్లించుకుంటారు.



# చీటకోడూర్ బ్రిడ్జి వద్ద బిజెపి నాయకుల నిరసన

జనగామటౌన్,నవంబర్ 05(ఆకాంక్ష న్యూస్): జనగామ మండలం చీటకోడూరు గ్రామంలోని వాగుపై ఉన్న లో లెవెల్ బ్రిడ్జిఇటీవల కురిసిన భారీ వర్షాలకు కొట్టుకుపోవడంతో బిజెపి జిల్లా అధ్యక్షుడు సౌడ రమేష్ ఆధ్వర్యంలోనిరసన చేపట్టారు అనంతరం సౌడ రమేష్ మాట్లాడుతూబ్రిడ్జి కొట్టుకుపోవడంతో సుమారు 15 గ్రామాలకు వాహనాల రాకపోకలు నిలిచిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు కలెక్టర్ వెంటనే స్పందించి బ్రిడ్జి నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# బ్రాస్లెట్ పోగొట్టుకున్న వారు హనుమకొండ పోలీస్ స్టేషన్ సంప్రదించగలరు

## - ఇన్స్పెక్టర్ మచ్చ శివకుమార్




హన్మకొండ, నవంబర్ 5 (ఆకాంక్ష న్యూస్): గత నెల 30వ తారీకు వచ్చిన వరదల్లో అలంకార్ ప్రాంతంలో రవి అనే వ్యక్తికి చేతి బంగారు బ్రాస్లెట్ దొరికినది, అతను స్థానిక హనుమకొండ పోలీస్ స్టేషన్ లో అప్పగించినాడు. ఎవరైనా తమ బ్రాస్లెట్ ని పోగొట్టుకున్నట్టయితే హనుమకొండ పోలీస్ స్టేషన్ కి వచ్చి, సరైన ఆధారాలు చూపించి తీసుకెళ్లగలరని సిఐ గారు తెలిపారు



# గాడిదలు దున్నపోతులతో నిరసన తెలుపుతాం.ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి

జనగామ టౌన్, నవంబర్ 05(ఆకాంక్ష న్యూస్): పోలీసులు ప్రభుభక్తి చాటుతున్నారని జనగామ ఎమ్మెల్యే పళ్ళ రాజేశ్వర్రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం పై గాటు వ్యాఖ్యలు చేశారు ప్రజా సమస్యలపై నిరసన చేస్తే తప్పుడు కేసులు పెట్టి జైల్లో ఎలా పెడతారు అని ప్రశ్నించారు కేసులను బేశరథిగా ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు బ్రిడ్జిలు నిర్మించకపోతే 100 గాడిదలు దున్నపోతులతో నిరసన చేస్తామని హెచ్చరించారు.

## పాపన్నపేట హెచ్‌పి గణపతి ఫ్యూయల్ స్టేషన్‌లో బహుమతుల ప్రధానం

మెదక్, నవంబర్ 05 : మండల కేంద్రంమైన పాపన్నపేట హెచ్‌పి గణపతి ఫ్యూయల్ స్టేషన్‌లో వినియోగదారులకు లక్కి డ్రాలో బహుమతులు అందజేశారు. లక్కీ డ్రాలో బంపర్ బహుమతి ఎల్ఈడి టీవీ మల్లంపేట గ్రామానికి చెందిన కోట నాగభూషణం అందజేశారు. బహుమతులు పాపన్నపేట ఏఎస్ఐ తుక్కయ్య చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో బంక్ యాజమాన్యం రామారపు రవీందర్ గుప్తా, రాజశేఖర్, నాగరాజు, నిరలాక్షప్ప, శ్రీకాంత్ అప్పతో పాటు తదితరులు పాల్గొన్నారు. డ్రా లో ఆయా గ్రామాలకు చెందిన వారు సైతం బహుమతులు అందుకున్నారు.

# ఆరోగ్యం



## నేరేడు పండ్లు తిన్న వెంటనే ఇవి అస్సలు తీసుకోకూడదు..విషంతో సమానమే!

సమ్మర్ లో మామిడికాయలతో పాటుగా లభించే మరో ఆరోగయకరమైన పండు నేరుడుకాయ. దీనిని ఇండియన్ బ్లాక్ బెర్రీ అని కూడా పిలుస్తుంటారు. నేరేడు పండు.. తీపి,పులుపు, కొద్దిగా వగరు యరుచుల సమ్మేళనంతో ప్రత్యేకమైన అనుభూతిని అందిస్తుంది. ఇది కేవలం రుచికి మాత్రమే కాకుండా అనేక ఔషధ గుణాలకు కూడా ప్రిసిద్ధి చెందింది. నేరేడు పండులో పొటాషియం, విటమిన్ సీ, మెగ్నీషియం, కాల్సియం, ఐరన్, ఫాస్పరస్ వంటి ఎన్నో పోషకాలు ఉంటాయి. కాబట్టి ఈ పండు తినడం ద్వారా మన ఆరోగ్యానికి చాలా మేలు జరుగుతుంది.

అయితే నేరేడు పండు తిన్న వెంటనే కొన్ని ఆహారపదార్థాల జోలికి వెళ్లకూడదు. నేరేడు పండు ఆరోగ్యానికి చాలా మంచిది అయినప్పటికీ కొన్ని ఆహార పదార్థాలను దానితో కలిపి లేదా తిన్న వెంటనే తీసుకోకూడదని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. అలా చేయడం వల్ల జీర్ణ సమస్యలు లేదా ఇతర అనారోగ్యాలు తలెత్తే అవకాశం ఉంది. కాబట్టి నేరేడు పండు తిన్న వెంటనే తీసుకోకూడని ఆహారాలు ఏంటో ఇక్కడ చూడండి. పాలు,పాల ఉత్పత్తులు నేరేడు పండ్లు తిన్న వెంటనే పాలు,టీ వంటి అస్సలు తీసుకోకూడదు. నేరేడు పండులో ఉండే ఆమ్ల గుణాలు పాలతో కలిసినప్పుడు విరుద్ధంగా పనిచేస్తాయి. ఇది జీర్ణక్రియను నెమ్మదింపజేస్తుంది..దీనివల్ల గ్యాస్, అజీర్ణం, మలబద్దకం,కడుపు నొప్పి వంటి సమస్యలు వస్తాయి. కాబట్టి నేరేడు పండు తిన్న తర్వాత కనీసం అరగంట నుండి ఒక గంట సమయం ఆగి పాలు లేదా పాల ఉత్పత్తులను తీసుకోవడం మంచిది. చాలామందికి తెలియని రహస్యం చాలా మందికి తెలియని విషయం ఏమిటంటే నేరేడు పండు తిన్న వెంటనే నీళ్లు కూడా తాగకూడదు. నేరేడు పండ్లు తిన్న వెంటనే నీళ్లు తాగడం వల్ల జీర్ణవ్యవస్థపై ప్రభావం పడి విరేచనాలు లేదా అజీర్ణం వంటి సమస్యలు రావచ్చని నిపుణులు చెబుతున్నారు. కాబట్టి నేరేడు పండు తిన్న తర్వాత 30 నుండి 40 నిమిషాల వరకు నీళ్లు తాగకుండా ఉండటం మంచిది.

ఖాళీ కడుపుతో తినకూడదు నేరేడు పండులో టానిక్ ఆమ్లం, ఆక్సాలిక్ ఆమ్లం వంటివి ఉండటం వల్ల ఖాళీ కడుపుతో తింటే కడుపులో గ్యాస్,అసిడిటీ, మంట లేదా వికారం, వాంతులు వంటి సమస్యలు రావచ్చు. ఉదయం అల్పాహారం తర్వాత లేదా భోజనం చేసిన కొన్ని గంటల తర్వాత నేరేడు పండ్లను తినడం మంచిది.

స్పైసీ ఫుడ్స్ నేరేడు పండ్లు తిన్న తర్వాత స్పైసీ ఫుడ్స్ అంటే కారం ఎక్కువగా ఉండే ఆహారాలు లేదా చిప్స్ వంటి జంక్ ఫుడ్ అస్సలు తీసుకోకూడదు. పొరపాటున తీసుకున్నారంటే అది విషంతో సమనమే. ఊరగాయలు నేరేడు పండ్లు తిన్న తర్వాత ఊరగాయలను తినడం మంచిది కాదు. ఊరగాయలలో సాధారణంగా ఎక్కువ నూనె, మసాలాలు, ఆమ్లాలు వెనిగర్ వంటివి ఉంటాయి. ఇవి నేరేడు పండుతో కలిసినప్పుడు కడుపులో గ్యాస్, అసిడిటీ వంటి సమస్యలను పెంచుతాయి. కాబట్టి నేరేడు పండ్లు తిన్న తర్వాత ఊరగాయలు తినాలనుకుంటే కనీసం ఒక గంట పాటు వేచి ఉండాలి.

## రోటీ,చపాతీల్లోకి అమోఘం..ధాభా స్టైల్ లో లసూని పాలక్ కర్రీ






లసూని పాలక్ కర్రీ అనేది భారతీయ వంటకాల్లో ఒక ప్రసిద్ధ వంటకం. ముఖ్యంగా నార్త్ ఇండయాలో ఇది చాలా ప్రాచుర్యం పొందింది. లసూని అంటే వెల్లుల్లి అని అర్థం,పాలక్ అంటే పాలకూర అని అర్థం. ఈ కర్రీలో వెల్లుల్లి రుచి డామినేట్ చేస్తుంది. పాలకూరతో కలిపి ఇది చాలా రుచికరంగా, పోషకభరితంగా ఉంటుంది. ఇది సాధారణంగా రోటీ, నాన్, పరాఠా లేదా అన్నంతో కలిపి తింటారు. ధాభా స్టైల్ లో లసూని పాలక్ ని మీ ఇంట్లోనే సులభంగా ఎలా తయారుచేసుకోవాలో ఇక్కడ చూడండి.

లసూని పాలక్ కర్రీ తయారీకి కావాల్సిన పదార్థాలు -పాలకూర -వెల్లుల్లి -ఉల్లిపాయ -పచ్చిమిర్చి -అల్లంవెల్లుల్లి పేస్ట్ -నూనె/నెయ్యి -జీలకర్ర -ఇంగువ -పసుపు -కారం -ధనియాల పొడి -గరం మసాలా -ఉప్పు -వేయించిన జీలకర్ర పొడి

తయారీ విధానం -ముందుగా స్టవ్ మీద గిన్నె లేదా పెద్ద బౌల్ పెట్టి అందులో కొన్ని నీళ్లు పోసి అందులోనే కొద్దిగా ఉప్పు, 1 టీస్పూన్ చక్కెర,చిటికెడు వంట సోడా వేసి మరిగించాలి. -నీళ్లు మరిగిన తర్వాత అందులో రెండు కట్టల పాలకూరను కాడలతో సహా వేసుకోవాలి. ఇందులోనే 4 పచ్చిమిరపకాయలను కట్ చేయకుండానే వేసి 10 నిమిషాల పాటు ఉడకనివ్వాలి. -తర్వాత స్టవ్ ఆపి పాలకూరను తీసి చల్ల నీళ్లల్లో వేసి చల్లారిన తర్వాత దాన్ని మిక్సీ గిన్నెలో వేసి అందులోన కొన్ని నీళ్లు పోసి మెత్తని పేస్ట్ లా గ్రైండ్ చేసుకోండి. -ఇప్పుడు స్టవ్ మీద పాన్ పెట్టి అందులో పావు కప్పు ఆయిల్ పోసి వేడి చెయ్యాలి. ఆయిల్ వేడయ్యాక అందులో రెండు ఎండుమిర్చి ముక్కలు,అరటీస్పూన్ జీలకర్ర వేసి వేపండి. -జీలకర్ర చిట్లిన తర్వాత అందులో రెండు చిటికెళ్ల ఇంగువ వేసి వేపండి. తర్వాత ఇందులో 2 టేబుల్ స్పూన్ల వెల్లుల్లి తరుగు వేసి లేత బంగారు రంగువచ్చే దాకా వేపుకోవాలి. -తర్వాత అందులో 1 ఉల్లిపాయ సన్నని తరుగు వేసి వేపుకోవాలి. ఉల్లి ఎరుపెక్కుతున్న సమయంలో అందులో 1 టేబుల్ స్పూన్ ఫ్రెష్ అల్లంవెల్లుల్లి పేస్ట్ వేపి వేపుకోవాలి. -తర్వాత అందులో 1 టేబుల్ స్పూన్ శెనగపిండి వేసిఓ పొంగు రానివ్వాలి. తర్వాత ఇందులో అరటేబుల్ స్పూన్ వేయించిన జీలకర్ర పొడి, అర టేబుల్ స్పూన్ ధనియా పొడి, పావు టీస్పూన్ పసుపు, రుచికి సరిపడా ఉప్పు, అర టేబుల్ స్పూన్ కారం వేసి వేయించుకోండి. -తర్వాత అందులో గ్రైండ్ చేసకున్న పాలక్ పేస్ట్ ని వేసి కలపాలి. -కావాలనుకుంటే ఇప్పుడు పాలక్ లో కొంచెం నీళ్లుపోసి అడ్జెస్ట్ చేసుకోవచ్చు. -పాలక్ లో నుంచి ఆయిల్ పైకి తేలేదాకా మధ్యమధ్యలో కలుపుతూ ఉడికించుకోవాలి. -ఆయిల్ పైకి తేలుతున్నప్పుడు అందులో కొద్దిగా గరం మసాలా, కొద్దిగా కొత్తిమీర తరుగు, 1 టేబుల్ స్పూన్ నలిపిన కసూరీ మేథ వేపి కలిపి స్టవ్ ఆఫ్ చేసేయండి. -ఇప్పుడు స్టవ్ మీద కడాయి పెట్టి అందులో 2 టేబుల్ స్పూన్ల నెయ్యి వేసి 1 ఎండుమిర్చి ముక్కలు.1 టేబుల్ స్పూన్ల వెల్లుల్లి తరుగు, కొద్దిగా జీలకర్ర వేసి వేయించి దీన్ని పాలక్ కర్రీలో వేసి కలపండి. అంతే లసూని పాలక్ కర్రీ రెడీ.

## మిగిలిపోయిన అన్నంతో మంచూరియా



మిగిలిపోయిన అన్నంతో చాలామంది పులిహెూర,గారెలు, టమాటో రైస్ వంటివి తయారుచేస్తుంటారు. మరికొందరు అయితే మిగిలిపోయిన అన్నం ఏం తింటాంలే అని పడేస్తుంటారు కూడా. అయితే మిగిలిపోయిన అన్నంతో టేస్టీ మంచూరియా చేసుకోవచ్చని మీకు తెలుసా? అది కూడా రెస్టారెంట్ లో తినే మంచూరియా కన్నా ఇంకా టేస్టీగా ఇంట్లోనే ఈజీగా తయారుచేసుకోవచ్చు. దీనికి ఎక్కువ సమయం కూడా పట్టదు. మిగిలిపోయిన అన్నంతో టేస్టీ మంచూరియా తయారీకి కావాల్సిన పదార్థాలు,తయారీ విధానం ఇక్కడ చూడండి.

తయారీకి కావాల్సిన పదార్థాలు -మిగిలిపోయిన అన్నం -కారం -ఉప్పు -జీలకర్ర పొడి -ధనియాల పొడి -నిమ్మరసం -మొక్కజొన్న పిండి -మైదాపిండి -క్యాప్సికమ్ -క్యారెట్ -ఆయిల్ -ఉల్లిపాయ -వెల్లుల్లి -పచ్చిమిర్చి -టమాటో -టమాటో కెచప్ -చాట్ మసాలా -గరం మసాలా

తయారీ విధానం -ముందుగా ఓ కప్పు మిగిలిపోయిన అన్నాన్ని మిక్సీ జార్ లో వేసి నీళ్లు పోయకుండానే మెత్తగా గ్రైండ్ చేసుకోండి.

-ఇప్పుడు ఓ పెద్ద బౌల్ తీసుకొని అందులో ఈ గ్రైండ్ చేసిన మిశ్రమాన్ని వేయండి. ఇందులోనే 1 క్యాప్సిక్సమ్ సన్నని తరుగు, 1 క్యారెట్ తరుగు, సన్నగా కట్ చేసిన 2 పచ్చిమిరపకాయల ముక్కలు, 1 ఉల్లిపాయ తరుగు వేసి కలపండి. -ఇప్పుడు అందులోనే అరకప్పు మైదాపిండి, 2 స్పూన్ల మొక్కజొన్న పిండి లేదా కార్న్ ఫ్లోర్, రుచికి సరిపడా ఉప్పు, 1 స్పూన్ కారం, పావు స్పూన్ జీలకర్ర పొడి, అర స్పూన్ ధనియాల పొడి, అరచెక్క నిమ్మరసం వేసి అన్నీ కలిసేలా బాగా కలుపుకోండి. -తర్వాత చేతులకు కొంచెం ఆయిల్ రాసుకోండి. కలిపిన మిశ్రమాన్ని కొంచెం కొంచెంగా చేతుల్లోకి తీసుకొని మీకు నచ్చిన సైజులో మంచూరిన్ బౌల్స్ లా చేసుకొని ఓ ప్లేట్ లో పెట్టుకోండి. -ఇప్పుడు స్టవ్ మీద బాండీ పెట్టి అందులో డీప్ ఫ్రై చేయడానికి తగింత ఆయిల్ పోసి వేడి చెయ్యండి. -ఆయిల్ బాగా వేడయ్యాక రెడీ చేసి పెట్టుకున్న మంచూరియన్ బౌల్స్ ని ఒక్కొక్కటిగా ఇందులో వేయండి. ఈ సమయంలో మంటను మీడియంలో ఉ ంచడం ముఖ్యం.

-గరిటతో నెమ్మదిగా వాటిని కదుపుతూ 10-15 నిమిషాలు మీడియం మంటమీద ఫ్రై చేసుకోవాలి. బంగారు రంగు వచ్చేదాకా ఫ్రై చేశాక వాటిని ఆయిల్ లో నుంచి తీసి ఓ ప్లేట్ లో పెట్టుకోవాలి. -ఇప్పుడు సాసింగ్ కోసం స్టవ్ మీద మరో పన్ లేదా అదే పాన్ పెట్టి 1 టేబుల్ స్పూన్ ఆయిల్ పోసి వేడి చెయ్యాలి. ఆయిల్ వేడయ్యాక అందులో సన్నగా కట్ చేసిన 5 వెల్లుల్లి రెబ్బలు, సన్నగా కట్ చేసిన 1 పచ్చిమిర్చి, 1 ఉల్లిపాయ సన్నని ముక్కలు వేసి కలర్ మారేదాకా ఫ్రై చేశాక అందులోనే 1 క్యారెట్ తరుము, 1 క్యాప్సికమ్ సన్నని ముక్కలు వేసి మధ్య మధ్యలో కలుపుతూ బాగా ఫ్రై చేసుకోండి. -తర్వాత అందులో సన్నగా కట్ చేసిన 1 టమాటో ముక్కలు వేసి 2 నిమిసాలు వేయించి ఇందులో అర స్పూన్ ఉప్పు, అర స్పూన్ కారం, అర స్పూన్ గరం మసాలా, అర స్పూన్ చాట్ మసాలా వేసి బాగా ఫ్రై చేశాక ఇందులో 4 స్పూన్ల టమాటో కెచప్ వేసి కలపండి. -1 నిమిషం తర్వాత అందులో వేయించిన మంచూరియా బాల్స్ వేసి 2 నిమిషాలు తక్కువమంట మీద కలుపుతూ ఫ్రై చేసుకొని స్టవ్ ఆఫ్ చేసేయండి. అంతే వేడి వేడి మంచూరియా రెడీ.

## పిల్లల్లో తెలివితేటలు,పెద్దల్లో నొప్పులు మాయం చేసే లడ్డు



డ్రై ఫ్రూట్ లడ్డు తయారీకి కావాల్సిన పదార్థాలు -బాదంపప్పు -జీడిపప్పు -ఎండుద్రాక్ష -గుమ్మడివిత్తనాలు -పుచ్చకాయ విత్తనాలు -గసగసాలు -యాలకల పొడి -ఖర్జూరం -పిస్తాపప్పు -ఎండుకొబ్బరి తురుము -నెయ్యి.

డ్రై ఫ్రూట్ లడ్డు తయారీ విధానం -ముందుగా ఓ ప్లేట్ లో అరకప్పు బాదంపప్పు(75గ్రా), అర కప్పు జీడిపప్పు, అరకప్పు ఎండుద్రాక్ష, అరకప్పు పిస్తా తీసుకోండి. వీటన్నింటిని చిన్న చిన్న చిన్న ముక్కలుగా కట్ చేసుకోండి. తర్వాత స్టవ్ మీద పాన్ పెట్టి అందులో 2 టేబుల్ స్పూన్ల నెయ్యి పోసి వేడి చేశాక ఇందులో కట్ చేసిన బాదంముక్కలు వేసి 2 నిమిషాలు కలుపుతూ వేయించుకున్నాక కట్ చేసిన జీడిపప్పు ముక్కలు వేసి మరో 2 నిమిషాలు కలుపుతూ వేయించిన తర్వాత ఇందులోనే కట్ చేసిన పిస్తాపప్పు ముక్కలు,ఎండుద్రాక్ష ముక్కలు,పావుకప్పు గుమ్మడి విత్తనాలు, 50 గ్రాముల పుచ్చ విత్తనాలు వేసి 3 నిమిషాలు కలుపుతూ వేయించుకోవాలి.

-ఇప్పుడు అందులో అరకప్పు ఎండుకొబ్బరి తురుము వేసి మరో 2 నిమిషాలు కలుపుతూ వేయించుకోవాలి. -తర్వాత అందులో 1 టేబుల్ స్పూన్ గసగసాలు వేసి 1నిమిషం కలుపుతూ వేయించాక స్టవ్ ఆఫ్ చేసేయాలి. ఇప్పుడు పాన్ లోని మిశ్రమం మొత్తాన్ని ఓ పెద్ద ప్లేట్ లో వేసుకోండి. -ఇప్పుడు 250 గ్రాముల కర్జూరం పళ్లు తీసుకొని వాటిలోని గింజలు తీసేసి కర్జూరాన్ని మిక్సీ గిన్నెలో వేసి పల్స్ మోడ్ లో తిప్పుతూ మెత్తగా గ్రైండ్ చేసుకోండి. -తర్వాత స్టవ్ మీద పాన్ పెట్టి అందులో 2 టేబుల్ స్పూన్ల నెయ్యి వేసి వేడి చేసి ఇందులో గ్రైండ్ చేసిన ఖర్జూరపండ్ల పేస్ట్ వేసి తక్కువమంటమీద 2 నిమిషాలు వత్తినట్లు చేస్తూ వేయించాక స్టవ్ ఆఫ్ చేసేసి ఇందులో పక్కన ప్లేట్ లో ఉంచిన వేయించిన డ్రై ఫ్రూట్స్ మిశ్రమాన్ని వేసి మెత్తం బాగా కలపాలి. ఇందులోనే అర టీస్పూన్ యాలకల పొడి యాలకల పొడి వేసి కలుపుకోండి. -ఇప్పుడు ఆ మిశ్రమాన్ని కొంచెం కొంచెంగా చేతుల్లోకి తీసుకొని లడ్డూల్లా ఒత్తుకోవాలి. అంతే టేస్టీ అండ్ హెల్తీ డ్రై ఫ్రూట్ లడ్డు రెడీ.

# సినిమా న్యూస్




## ఆ నొప్పి, బాధ వారు కూడా అనుభవించాలి

ఈ మధ్యకాలంలో సెలబ్రిటీలు ఎక్కువగా తమ సినిమా ప్రమోషన్స్ చేసుకోవడానికి రియాల్టీ షోలలో పాల్గొంటూ సందడి చేస్తున్న విషయం తెలిసిందే. మరి కొంతమంది టాప్ షోలలో కూడా పాల్గొంటూ ఆకట్టుకుంటున్నారు. అందులో భాగంగానే నేషనల్ క్రష్ రష్మిక మందన్న తాజాగా నటిస్తున్న చిత్రం ది గర్ల్ ఫ్రెండ్. భారీ అంచనాల మధ్య ప్రేక్షకుల ముందుకు రాబోతున్న ఈ సినిమా నవంబర్ 7వ తేదీన తెలుగు ,హిందీ భాషల్లో విడుదల కానుండగా.. తమిళ్, మలయాళం, కన్నడ భాషల్లో నవంబర్ 14వ తేదీన రిలీజ్ కాబోతోంది. రాహుల్ రవీంద్రన్ దర్శకత్వంలో కన్నడ హీరో దీక్షిత్ శెట్టి లీడ్రోల్ పోషిస్తూ వస్తున్న ఈ చిత్రం ప్రమోషన్స్ లో భాగంగా రష్మిక జోరుగా పాల్గొంటున్న విషయం తెలిసిందే. ఇదివరకే బిగ్ బాస్ సీజన్ 9 షోలో గెస్ట్ గా పాల్గొని తన సినిమాను ప్రమోట్ చేసిన ఈ ముద్దుగుమ్మ.. ఇప్పుడు జగపతిబాబు హోస్టా వ్యవహరిస్తున్న జయమ్ము నిశ్చయమ్మురా కార్యక్రమానికి విచ్చేసింది. ఎపిసోడ్లో భాగంగా ఆ నొప్పి, బాధ, నరకం మగవారు కూడా అనుభవించాలి అంటూ చేసిన కామెంట్లు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి మరి రష్మిక ఎందుకు అలాంటి కామెంట్స్ చేసింది అనే విషయం ఇప్పుడు చూద్దాం.. సినిమా ప్రమోషన్స్ లో భాగంగానే రష్మిక చిన్ననాటి విషయాలను... ఆమె కెరియర్ , సినిమా , వ్యక్తిగత విషయాలు అన్నింటినీ పంచుకుంది. అలాగే జగపతిబాబు ఆమె కోరికను కూడా బయటపెట్టి అందరిని ఆశ్చర్యపరిచారు. జగపతిబాబు మాట్లాడుతూ.. మగవారికి కూడా పీరియడ్స్ రావాలని గట్టిగా అనుకున్నట్టు ఉన్నావు కదా! అని ప్రశ్నించగా.. అవును మగవారికి కూడా పీరియడ్స్ రావాలి ?.. అప్పుడే ఆడవారు పడే బాధ, నరకం వారికి తెలుస్తుంది. పీరియడ్స్ వచ్చినప్పుడు మహిళలు పడే ఇబ్బంది ఏంటో తెలుస్తుంది అంటూ చాలా ఘాటుగా




కామెంట్లు చేసింది రష్మిక మందన్న. ప్రస్తుతం రష్మిక చేసిన కామెంట్లు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి.

## సముద్రుడికే చెమటలు పట్టిస్తున్న సన్నీ లియోన్!



బాలీవుడ్, హాలీవుడ్, టాలీవుడ్ లో సన్నీ లియోన్ అనే పేరు తెలియని వారు ఉండరు. ఈ ముద్దుగుమ్మ తన బోల్డ్ అందాలతో ఎంతోమందికి దగ్గరైపోయింది. అయితే అలాంటి ఈ ముద్దుగుమ్మ తాజాగా సముద్రంలో గ్లామర్ లుక్ ఇస్తూ అభిమానులను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తోంది. తాజాగా సన్నీలియోన్ సముద్రంలో షిప్ లో వెళ్తున్న కొన్ని ఫోటోలు తన ఇన్స్టాగ్రామ్ ఖాతాలో షేర్ చేసింది. ఈ ఫోటోలో షిప్ లో సముద్రం మధ్యలో సన్నీలియోన్ పింక్ కలర్ బికినీలో అందాలు చూపిస్తూ తెగ సందడి చేసింది. ప్రస్తుతం సన్నీ లియోన్ షేర్ చేసిన ఈ ఫోటోలను చూసిన చాలామంది జనాలు పలు రకాల కామెంట్లు పెడుతున్నారు. సన్నీ లియోన్ అందానికి మేమంతా దాసులమైపోయాం అంటూ ఫైర్ ఏమోజీస్ ని పెడుతున్నారు.. అయితే సన్నీలియోన్ నుండి ఇలాంటి ఫోటోలు ఎక్స్పెక్ట్ చేయడం మామూలే..ఎందుకంటే తరచూ ఇలాంటి ఫోటోలను తన సోషల్ మీడియా ఖాతాలో షేర్ చేస్తూ ఫాలోవర్స్ ని పెంచుకునే పనిలో పడుతోంది ఈ ముద్దుగుమ్మ. సన్నీలియోన్ విషయానికి వస్తే.. ఈమె ఇండియాకి చెందిన అమ్మాయే.. సన్నీ లియోన్ తండ్రి టిబెట్ లో పుట్టి ఢిల్లీలో పెరిగగా.. తల్లి హిమాచల్ ప్రదేశ్లో పుట్టి పెరిగింది. అలా వీరి పెళ్లయ్యాక ఇండియా వదిలేసి కెనడాలో వెళ్లి స్థిరపడ్డారు. అలా సన్నీ లియోన్ ఇండియన్ నటి అయినప్పటికీ కెనడాలో పుట్టి పెరగడం వల్ల చాలామంది కెనడానే అనుకుంటారు. ఇక సన్నీలియోన్ అసలు పేరు కరణ్ మల్హోత్రా. కానీ ఆ తర్వాత పేరు మార్చుకుంది. చిన్నప్పటి నుండి ఎంతో ఫ్రీడమ్ గా పెరిగిన సన్నిలియోన్ డాన్స్ చేయడం, పాటలు పాడడం ఇలా చిన్నతనంలో ఎన్నో చేసేది. అలా 11 ఏళ్ల వయసులోనే సన్నిలియోన్ తన బాయ్ ఫ్రెండ్ తో కలిసి మొదటి ముద్దు ఎక్స్పీరియన్స్ చేసింది. ఇక టీనేజ్లోకి వచ్చాక మోడలింగ్ రంగంలో రాణించాలనుకుంది. కానీ 1999లో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి పీడియాట్రిక్ నర్స్ గా శిక్షణ తీసుకుంది. 2011లో హిందీ బిగ్ బాస్ షోలోకి కంటెస్టెంట్ గా వెళ్లి బాలీవుడ్ సినిమాల్లో అవకాశాలు అందుకుంది. ఇక సన్నీలియోన్ మొదటి హిందీ మూవీ జిస్మ్ 2.. ఈ సినిమాతోనే బాలీవుడ్ రంగంలోకి అడుగు పెట్టింది.


## అరుంధతి రీమేక్.. ఎలా చూసినా డేంజరే!



టాలీవుడ్ సినీ హిస్టరీలో సూపర్ నేచురల్ థ్రిల్లర్ లకు కొత్త దారి చూపించిన సినిమా అరుంధతి. పునర్జన్మ కథగా తెరకెక్కిన ఈ సినిమా మాయ, మంత్రం, సెంటిమెంట్, థ్రిల్ అన్నింటినీ కలగలిపి ఆడియన్స్ ను ఆకట్టుకుంది. హార్రర్, థ్రిల్లర్, ఎమోషన్స్ అన్నింటినీ బ్యాలెన్స్ చేస్తూ వచ్చిన ఈ సినిమాకు ఇప్పటికీ ఆడియన్స్ గుండెల్లో ప్రత్యేక స్థానముంటుంది. అప్పటివరకు హీరోల సరసన రొమాంటిక్ సినిమాలు చేస్తూ వచ్చిన అనుష్కను స్టార్ హీరోయిన్ గా మార్చింది ఆ సినిమానే. అరుంధతి సినిమా అనుష్కకు ఉత్తమ నటిగా నంది అవార్డు, ఫిల్మ్ ఫేర్ అవార్డులను కూడా తెచ్చిపెట్టింది. అప్పట్లోనే అరుంధతిలో వచ్చిన వీఎఫ్ఎక్స్ ఎంతో హాట్ టాపిక్ గా మారడంతో పాటూ ఈ మూవీ సాధారణ ఆడియన్స్ నుంచే కాకుండా విమర్శకుల నుంచి కూడా ప్రశంసలు అందుకుంది. అలాంటి మైథలాజికల్ థ్రిల్లర్ ను ఇప్పుడు బాలీవుడ్ లో రీమేక్ చేస్తున్నారు. ప్రస్తుతం హార్రర్ సినిమాలకు మంచి ఆదరణ ఉ ండటంతో ఈ సినిమాను రీమేక్ చేయాలని భావించి దాన్ని పట్టాలెక్కించడానికి ప్రయత్నాలు చేస్తున్నట్టు తెలుస్తోంది. అయితే అరుంధతి లాంటి మాస్టర్ పీస్ సినిమాలను రీమేక్ చేయడానికి ఎన్నో గట్స్ కావాలి. అందులోనూ ఓ భాషలో బ్లాక్ బస్టర్ గా నిలిచిన సినిమాను రీమేక్ చేస్తే దానికి పోలికలు పెట్టే ప్రమాదం కూడా ఉంటుంది. విమర్శల పాలైన అరుంధతి బెంగాలీ రీమేక్ యధాతథంగా రీమేక్ చేస్తే సీన్ టూ సీన్ దించేశారంటారు. పోనీ కొన్ని మార్పులు చేద్దామా అంటే కథను మార్చి పాడుచేశారని అంటారు. అందుకే రీమేక్స్ ఎప్పుడైనా డేంజరే. ఆల్రెడీ ఈ మాస్టర్పీస్ ను బెంగాలీలో రీమేక్ చేశారు. అయితే ఆ రీమేక్ చూసి నార్త్ ఆడియన్స్ బెంగాలీ వెర్షన్ ను ఒరిజినల్ మూవీతో కంపేర్ చేస్తూ పలు వీడియోలతో ట్రోల్ చేశారు. అలాంటి సినిమాను ఇప్పుడు బాలీవుడ్ లో రీమేక్ చేయడం, అందులోనూ అనుష్క నటించిన పాత్రను శ్రీలీలతో చేయించడమంటే ఇది చాలా పెద్ద సవాలనే చెప్పాలి. టాలీవుడ్ లో వరుస ఫ్లాపులతో ఇబ్బంది పడుతున్న శ్రీలీలకు అరుంధతి రీమేక్ ఛాన్స్ సువర్ణావకాశమైనప్పటికీ ఆమె అనుష్క స్టాండర్డ్స్ ను ఏ మేరకు మ్యాచ్ చేస్తుందనేది ఇప్పుడు ప్రశ్నగా మారింది. పైగా ఈ సినిమాకు ప్రస్తుతం పెద్దగా ఫామ్ లో లేని మోహన్ రాజా దర్శకత్వం వహిస్తున్నారంటున్నారు. అన్నీ బావుండి సినిమా వర్కవుట్ అయితే బానే ఉంటుంది కానీ ఒకవేళ ఏమైనా తేడా కొట్టి రిజల్ట్ కాస్త అటూ ఇటూ అయితే అటు శ్రీలీల, ఇటు మోహన్ రాజా ఎన్నో విమర్శలు ఎదుర్కోవాల్సి ఉంటుంది. కాబట్టి ఎలా చూసుకున్నా శ్రీలీలకు అరుంధతి రీమేక్ డేంజరే.

## చందమామతో స్టైలిష్ ఐకన్

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ - అల్లు స్నేహ రెడ్డి జంట టాలీవుడ్ లో అత్యంత ప్రభావవంతమైన జంటలలో ఒకరు అనడంలో ఎలాంటి సందేహం లేదు. తమదైన ఛామ్, సెన్సిబిలిటీస్ తో అభిమానుల హృదయాల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదిం చారు. ఈజంట విదేశీ విహార యాత్రలు సహా కుటుంబంలో నిరంతర వేడుకలకు సంబం ధించిన స్పెషల్ ఫోటోషూట్లను ఇన్స్టాలో షేర్ చేస్తూ అభిమా నులకు టచ్లో ఉన్నారు. ఇటీవల అల్లు శిరీష్ నిశ్చితార్థ వేడుకల నుంచి కొన్ని ఫోటోలు ఇంటర్నెట్ లో వైరల్ అయిన సంగతి తెలిసిందే. శిరీష్- నయనిక జంటను ఆశీర్వదించేందుకు పలువురు సెలబ్రిటీ కపుల్ వేడుకకు అటెండయ్యారు. ఇదే వేడుకలో అల్లు అర్జున్- స్నేహా రెడ్డి జంట ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. నిశ్చితార్థ వేడుకలో బన్ని-స్నేహ జంట ప్రత్యేకమైన డిజైనర్ దుస్తుల్లో ఎంతో అందంగా కనిపించారు. ఐకాన్ స్టార్ స్టైలిష్ లుక్స్ తో పాటు, ఒక టాప్ మెడల్ కి ఎంతమాత్రం తగ్గని సౌందర్య రాశి స్నేహాతో ఫోటోషూట్ కావడంతో ఈ జంట ఫోటోలు ఇంటర్నెట్ లో వేగంగా దూసుకెళ్లాయి. ఈ అందమైన జంట స్మైలీ లుక్ ఎంతో ఆకర్షణీయంగా కనిపించింది. స్నేహ రెడ్డి తన ఇన్స్టా పోస్ట్కు -మెరుపు కలలు- చిత్రంలోని -వెన్నెలవే వెన్నెలవే- అనే ఎవర్గ్రీన్



రొమాంటిక్ ట్రాక్ను జోడించారు. ఈ పోస్ట్ అభిమానుల్లో వేగంగా వైరల్ అవుతోంది. ఇదే ఈవెంట్లో మెగాస్టార్ చిరంజీవి- సురేఖ దంపతులతో పాటు, రామ్ చరణ్- ఉపాసన దంపతులు, వరుణ్ తేజ్- లావణ్య దంపతులు కూడా సందడి చేసిన సంగతి తెలిసిందే. కెరీర్ మ్యాటర్ కి వస్తే.. అల్లు అర్జున్ ప్రస్తుతం అట్లీ దర్శకత్వంలో సైన్స్ ఫిక్షన్ చిత్రంలో నటిస్తున్నారు. ఇది భారతదేశంలో నెవ్వర్ బిఫోర్ అనిపించేంత భారీ బడ్జెట్ తో అసాధారణంగా తెరకెక్కుతోంది. సన్ పిక్చర్స్ దీనిని నిర్మిస్తోంది. ఈ చిత్రంలో దీపికా పదుకొనే కథానాయికగా నటిస్తోంది.

Printed, Published and Owned by PENAGONDA SATHISH,Printed at BUILDING NO: 1-17-18, SVN COLONY, SUNDAY PRINTING PRESS,Editor: PENAGONDA SATHISH,: H NO : 8-4-458, RAM NAGAR, GODAVARIKHANI, PEDDAPALLI, TELANGANA - 505209. RNI.No.TGTEL/25/A1964,Cell : 8333818121,Email: akankshanewsdaily@gmail.com